మంగళవారం
01 ఏప్రిల్
2025

పేజీలు : 06
సంపుటి : 04
సంచిక : 123

TELTEL/2021/81079
ఆంధ్రప్రదేశ్
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఎడిటర్ : అనిల్ కుమార్
హైదరాబాద్ | CIRCULATED FROM TELANGANA AND ANDRAPRADESH

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



# ఆంధ్రప్రదేశ్ ఐకానిక్ క్యాపిటల్‌గా విశాఖ

- పెట్టుబడులతో మారనున్న రూపురేఖలు
- ప్రజాదర్బార్‌లో అర్జీలు స్వీకరించిన లోకేశ్

**విశాఖపట్టణం,మార్చి 31అక్షరవిజేత :** విశాఖను ఆంధ్రప్రదేశ్ ఐకానిక్ క్యాపిటల్ గా మార్చుతామని, విశాఖ రీజియన్ పెట్టుబడులకు కేంద్రంగా మారుతోందని మంత్రి నారా లోకేష్ అన్నారు.. ఆర్థికవృద్ధిలో విశాఖను దేశంలోనే ఐదవ స్థానంలో నిలపాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామన్న ఆయన.. విశాఖను ఒక బ్రాండ్ గా మార్చుతాం.. విశాఖలో 2029లోపు 5 లక్షల ఐటీ– ఉద్యోగాలను కల్పిస్తామని స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లా పర్యటన కోసం.. విశాఖకు వచ్చిన ఆయన.. పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాజకీయంగా విశాఖ ఎప్పుడూ మమ్మల్ని ఆదరిస్తూనే వుంది... 2019లో రాష్ట్రం అంతా ఒక విధమైన ఫలితం వస్తే.. ఇక్కడ టీడీపీ గెలిచింది.. 2024 ఎన్నికల మెజారిటీలో నాదే రికార్డు అనుకున్నా.. గాజువాక, భీమిలిలో నాకంటే ఎక్కువ మెజారిటీలు రావడం ఇక్కడ ప్రజల ఆదరణకు నిదర్శనంగా అభివర్ణించారు.. విశాఖలో అర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ప్రారంభం కానుంది.. హైడ్రో పవర్ గేమ్ చేంజర్ కానుంది అన్నారు మంత్రి లోకేష్.. గతంలో వెళ్ళిపోయిన లులూ గ్రూప్ మళ్ళీ

వివరాలు 2లో



# ఆఫ్‌షోర్ మైనింగ్‌తో తీవ్ర నష్టం

- తీరప్రాంత జీవజాలానికి ముప్ప
- ప్రధానికి రాసిన లేఖను విడుదల చేసి రాహుల్

**న్యూఢిల్లీ,మార్చి 31అక్షరవిజేత :** కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవులలో ఆఫ్‌షోర్ మైనింగ్ కు టెండర్లను రద్దు చేయాలని కోరుతూ లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ప్రధాని మోడీకి ఇటీవల లేఖ రాశారు. మార్చి 25న రాసిన లేఖ రాహుల్ వాట్సాప్ ద్వారా షేర్ చేశారు. ఆఫ్‌షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు

వివరాలు 2లో

# ప్రజారోగ్యానికి 64 వేల కోట్లు ఖర్చు

- దారిద్ర్యరేఖ నుంచి 25 కోట్ల మందికి విముక్తి
- హిమాచల్ పర్యటనలో హోంమంత్రి అమిత్ షా

**సిమ్లా,మార్చి 31అక్షరవిజేత :** ప్రజారోగ్యం కోసం కేంద్ర ప్రభుత్వం 64 వేల కోట్లు ఖర్చు చేసినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. సోమవారం హర్యానా హిసార్‌లో జరిగిన మహారాజా అగ్రసేన్ మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అమిత్‌షా మోడీ ప్రభుత్వ విజయాలను ప్రస్తావించారు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం 25 కోట్ల మందిని దారిద్ర్యరేఖ నుంచి బయటకు తీసుకొచ్చింది. 20 కోట్ల మందికి ఆశ్రయం కల్పించడానికి నాలుగు కోట్ల ఇళ్లను నిర్మించాం. 81 కోట్ల మందికి



నెలకు ఐదు కిలలో ఉచిత రేషన్‌ను కేంద్ర ప్రభుత్వం అందించిందని ఆయన అన్నారు. 2014 వరకు 12 కోట్ల

వివరాలు 2లో




# ఏపీలో ఘోర రోడ్డు ప్రమాదం..

**- పసికందుతో సహా మరో ముగ్గురు దుర్మరణం**

**అమరావతి,మార్చి 31అక్షరవిజేత :** ఏపీలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంగా వచ్చిన కారు లారీని ఢీ కొట్టడంతో చిన్నారితో సహా ముగ్గురు మృతి చెందారు. కృష్ణా జిల్లా అవనిగడ్డ మండలం పులిగడ్డ వద్ద ఈ ప్రమాదం జరిగింది. కారులో ఉన్న పసికందుతో

వివరాలు 2లో

# ఎపిలో 51 కరువు మండలాల ప్రకటన

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**అమరావతి,మార్చి 31అక్షరవిజేత :** వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకున్న కూటమి ప్రభుత్వం కరువు మండలాలపై దృష్టి సారించింది. ఏపీలో కరువు మండలాలుగా 51 మండలాలను ప్రకటించారు. ఇందులో భాగంగానే కరువు మండలాలపై కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. 37 మండలాల్లో తీవ్రమైన కరువు ఉన్నట్లు ఉత్తర్వుల్లో వెల్లడించారు. 14 మండలాల్లో కరువు ప్రభావం ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు రబీ సీజన్ 2024–25 కరువు మండలాలను వెల్లడిస్తూ ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల రాష్ట్ర విపత్తుల నిర్వహణ కార్యాలయంలో నిర్వహించిన కరువు ప్రభావ కమిటీ సమావేశంలో జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖలు సమర్పించిన నివేదికలను కరువు ప్రభావ కమిటీ– నిశితంగా పరిశీలించింది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన నివేదికలను తాము దృష్టిలో ఉంచుకుని, వర్షపాతం లోటు–, పంటల నష్టం, భూగర్భ జలాల స్థాయి, వ్యవసాయ స్థితిగతులను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని సిసోడియా ప్రకటించారు.

# కొడాలి నానికి తీవ్ర గుండె సంబంధ వ్యాధి

**- హుటాహుటిన ముంబై తరలింపు**



వివరాలు 2లో

# ఛత్తీస్‌గఢ్‌లో మరోమారు కాల్పులు

**- ఎన్‌కౌంటర్‌లో మహిళా మావో రేణుక హతం**



వివరాలు 2లో

# యువత కోసం పవన్ తపన

**ఉత్తరాంధ్రకు పెట్టుబడులే లక్ష్యం: మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి**



**విశాఖపట్టణం,మార్చి 31అక్షరవిజేత :** యువత కోసం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తపన పడుతున్నారని, ఉత్తరాంధ్రకు భారీ పెట్టుబడులు వస్తాయని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.. విశాఖపట్నంలో ఆయన మాట్లాడుతూ.. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఉత్తరాంధ్ర యువతకు ఉపాధి కల్పించాలని తపన పడుతున్నతారు.. ఉత్తరాంధ్రకు భారీ స్థాయిలో పెట్టుబడులు వస్తాయనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. దీపం పథకం -2, లో భాగంగా 99 లక్షల మంది లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ అందించాము. గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం కొనుగోలు చేసి 24 గంటలలో రైతులకు డబ్బులు అందించాం.. మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నాం.. పవన్ కల్యాణ్ గిరిజన గ్రామాలలో పర్యటించి రోడ్లకు శంకు స్థాపన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇక, జనసేన పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న నియోజ కవర్గాలలో అభివృద్ధి, సంక్షేమం అందించదనికి ప్రణాళిక తయారుచేసుకున్నాం అన్నారు నాదెండ్ల మనోహర్.. పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభ విజయవంతం అయ్యిందన్న ఆయన.. సభ విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.. అన్ని స్థాయిలలో కమిటీలు ఏర్పాటు–కు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.. టీడీపీ, బీజేపీతో కలసి ప్రజలు కోసం అంకితభావంతో జనసేన నాయకులు పనిచేయాలని సూచించారు.. గత ప్రభుత్వంలో విశాఖపట్నరంలో లాండ్ అడర్ సమస్య సృష్టించారు. ఋషికొండలో ప్రజాధనంతో ప్యాలస్ నిర్మించారు. విశాఖలో భూకబ్జాలకు పాల్పడ్డారు, పర్యావరణం విధ్వసం చేశారని మంత్రి నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు.. కానీ లభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.



# ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం

**- కాకినాడ పోర్టు వద్ద జెండా ఊపిన ఉత్తమ్**

**కాకినాడ,మార్చి 31అక్షరవిజేత :** కాకినాడ పోర్టు నుంచి ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ రాష్ట్రానికి చెందిన బియ్యంవెళ్లాయి. ఫిలిప్పీన్స్‌కు 8 లక్షల టన్నుల బియ్యం ఇవ్వడానికి ఒప్పందం కుదిరింది.. ఈ ఒప్పందంలో భాగంగా తొలి విడతలో 12,500 టన్నుల బియ్యం పంపించారు.. లోడింగ్ పక్రియ పూర్తి చేసుకుని ఫిలిప్పీన్స్‌కు వెళ్తున్న షిప్‌ను తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఫిలిప్పీన్స్ కి 8 లక్షల టన్నులు బియ్యం ఇవ్వడానికి ఒప్పందం చేసుకున్నాం.. అందులో భాగంగా తొలివిడతగా 12500 టన్నుల బియ్యం పంపిస్తున్నాం అని వెల్లడించారు.. ఇతర దేశాలతో కూడా సంప్రదింపులు జరుగుతున్నాయి.. తెలంగాణలో 280 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి జరుగుతోందన్నారు.. మా రాష్ట్ర రేషన్ అవసరాలు తీరిన తర్వాత మిగిలిన వాటిని

వివరాలు 2లో



# ప్రజారోగ్యానికి 64 వేల కోట్లు ఖర్చు

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబాలకు టాయిలెట్ సౌకర్యాలు లేవు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి టాయిలెట్లు- అందించిన రాష్ట్రంగా హర్యానా నిలిచింది. దానికి హర్యానా ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. మోడీ ప్రభుత్వం మౌలిక సదుపాయాల రంగంలో విశేష కృషి చేసింది. ప్రజారోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ కేంద్రాల కోసం రూ. 64 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు. గత పది సంవత్సరాల్లో 700కిపైగా ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లు, 382 బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు, 602 క్రిటికల్ కేర్ బాక్స్‌లు స్థాపించాము. నేడు దేశంలో 23 ఎయిమ్స్ ఆసుపత్రులు ఉన్నా యి. గతంలో వైద్య విద్యార్థులకు కేవలం 51 సీట్లు మాత్రమే ఉండేవి. నేడు వాటి సంఖ్యను 1,15,000కి పెంచాము. రాబోయే ఐదు సంవత్సరాల్లో మరో 85 వేల సీట్లను పెంచను న్నామని ఆయన పేర్కొన్నారు. గతంలో హర్యానాలో కులతత్వం కారణంగా ఉద్యోగాలలో అవినీతి పెరిగిపోయి రాష్ట్ర పరువుపో యింది. కానీ బిజెపి ప్రభుత్వ హయాంలో 80 వేల ఉద్యోగాలు ఇచ్చి ప్రజాస్వామ్యంలో కులం ఆధారంగా రాజకీయాలు జరగవ ని నిరూపించింది అని అమిత్‌షా అన్నారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి హయాంలో రాష్ట్ర బడ్జెట్ 37 వేల కోట్లు ఉండేది. అదే ఇప్పుడు నయాబ్ సింగ్ సైనీ నేతృత్వంలోని హర్యానాకు కేటాయించిన బడ్జెట్ రెండు లక్షల కోట్లకు పెరిగింది అని అమిత్‌షా హైలెట్ చేశారు.

# ఏపీలో ఘోర రోడ్డు ప్రమాదం..

(మొదటి పేజీ తరువాయి)

ముగ్గురు మృతి చెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో వారిని అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇంకా మృతుల వివరాలు ఇంకా తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం

(మొదటి పేజీ తరువాయి)

ఇటు-వంటి ప్రయత్నాలు చేయలేదు.. స్వయంగా నేను వెళ్లి రైస్ ఎగుమతులు పై చర్చిస్తానని మంత్రి ఉత్తమ్ అన్నారు.

## తిరుపతిలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

**తిరుపతి,మార్చి 31:** తిరుపతి శ్రీ కోదండరామ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు భాగంగా ఐదో రోజు సోమవారం శ్రీరామచంద్రుడు మోహినీ అవతారంలో పల్లకీలో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చాడు. ఈ సందర్భంగా ఆలయ నాలుగు మాడ వీధుల్లో జరిగిన ఉత్సవంలో భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ సురాసురులు అమృతం కోసం క్షీరసాగరాన్ని మథిస్తారని, చివరికి వారు కోరుకున్న అమృతం లభిస్తుందని, దానిని పంచుకోవడంలో కలహంలో అసురులను వంచించి, సురులకు అమృతాన్ని పంచడానికి శ్రీహరి మోహినీ రూపంతో సాక్షాత్కరించాడని అన్నారు. తనకు భక్తులు కానివారు ఆ మాయాధీనులు కాక తప్పదనీ, తనకు ప్రసన్నులైనవారు మాయను సులభంగా దాటగలరనీ మోహినీ రూపం తెలియజేస్తుందన్నారు. అనంతరం ఆల యంలో స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. రాత్రి 7 నుంచి 10 గంటల వరకు గరుడసేవ నిర్వహిం చనున్నారు. తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనానికి 31 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని ఆలయ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 62,263 మంది భక్తులు దర్శించుకోగా 25,733 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.65 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు.

# మాజీ మంత్రి కాకాణికి మరోసారి నోటీసులు



**తిరుపతి,మార్చి 31:**పొదలకూరు మండలంలో జరిగిన అక్రమ మైనింగ్ కేసులో సోమవారం విచారణకు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి డుమ్మా కొట్టారు. గోవర్ధన్ రెడ్డికి పోలీసులు మరోసారి నోటీసులు ఇచ్చారు. దీంతో మరోసారి నోటీసులు ఇచ్చిన పోలీసులు.. మంగళవారం విచారణకు రావాలని ఆదేశించారు. నోటీసులు ఇచ్చేందుకు హైదరాబాద్‌లోని కాకాణి ఇంటికి వెళ్లారు పోలీసులు. అయితే మాజీ మంత్రి అందుబాటులో లేకపోవడంతో బంధువులకు నోటీసులు ఇచ్చారు. రేపు ఉదయం 11 గంటలకు విచారణకు హాజరుకావాలని.. లేకపోతే చట్టపరంగా చర్యలు ఉంటాయని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# ఆంధ్రప్రదేశ్ ఐకానిక్ క్యాపిటల్‌గా విశాఖ

(మొదటి పేజీ తరువాయి)

ల్యాండ్ మార్క్ కన్వెన్షన్ హాల్ నిర్మాణానికి సిద్ధం అవుతోందని వెల్లడించారు.. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌తో విశాఖ రూపు రేఖలు మారిపోనున్నాయి.. అంతర్జాతీయ సదుపాయాలతో మరిన్ని స్టేడియాలను నిర్మాణం చేస్తాం అన్నారు.. మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తయ్యేలోపు ప్రపంచ శ్రేణి మౌలిక సదుపాయాలతో విశాఖ కూడా అంతర్జాతీయ నగరంగా మారుతుందని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు..లోకేశ్ తన రెండో రోజు పర్యటనలో సోమవారం ఉదయం విశాఖ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 60వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న సామాన్య ప్రజానీకం నుంచి మంత్రి నారా లోకేష్ అర్జీలు స్వీకరించారు. కూటమి ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఇతర రాష్ట్రాల మాదిరిగా రెగ్యులరైజేషన్ కాకుండా ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకాలను కేవలం డైరెక్ట్ రిక్రూట్ మెంట్ (డీఎస్సీ నోటిఫికేషన్) పద్ధతిలో మాత్రమే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ ప్రత్యేక ఉపాధ్యాయ సమాఖ్య ప్రతినిధులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. సమైక్యాంధ్ర ఉద్యమ సమయంలో ఏపీఎస్ఆర్టీసీ నర్సీపట్నం డిపోలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తూ తన భర్త మరణించాడని, కాంట్రాక్ట్ కార్మికుల కుటు-ంబాలకు బ్రెడ్ విన్నర్ స్కీమ్ వర్తింపజేస్తామని 2013లో యూనియన్‌తో జరిగిన అగ్రిమెంట్ అమలు చేయకపోవడంతో తమ కుటు-ంబం రోడ్డున పడిందని విశాఖకు చెందిన కె.రమాదేవి మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. బ్రెడ్ విన్నర్ స్కీమ్‌ను అమలుచేసి తమకు న్యాయం జరిగేలా చూడాలని విన్నవించారు. విశాఖ పెందుర్తి నియోజకవర్గం వేపగుంట జెడ్ పీహెచ్ స్కూల్ వెనుక ఉన్న ప్రభుత్వ స్థలాన్ని గత వైసీపీ ప్రభుత్వ అండతో కబ్జా చేసి భవనాలు నిర్మించారని, సదరు స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడాలని విశాఖకు చెందిన రేపర్తి రాజు విజ్ఞప్తి చేశారు. అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదని వాపోయారు. ఇంజనీరింగ్ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని విశాఖపట్నానికి చెందిన కె.సౌజన్య విజ్ఞప్తి చేశారు. ఆయా అర్జీలను పరిశీలించి త్వరితగతిన పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.నగరంలోని పార్టీ కార్యాలయంలో ఉదయం 9.30 గంటలకు బయలుదేరి బీచ్‌రోడ్డులోని హోటల్ నోవాటెల్ విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు.

# ఆఫ్‌షోర్ మైనింగ్‌తో తీవ్ర నష్టం

(మొదటి పేజీ తరువాయి)

జీవరాశికి జరిగే నష్టాన్ని అంచనా వేయకుండానే మైనింగ్‌కు ప్రైవేటు టెండర్లను ఆహ్వానించడం పట్ల తాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు రాహుల్ లేఖలో పేర్కొన్నారు. ఆఫ్‌షోర్ మైనింగ్‌కు స్థానికుల అభిప్రాయం, పర్యావరణ అధ్యయనాలు నిర్వహించకుండా అనుమతించడాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని మోడికి రాసిన లేఖలో రాహుల్ పేర్కొన్నారు. ??ఆఫ్‌షోర్ ఏరియాస్ మినరల్ (డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్) సవరణ చట్టం 2023 తీవ్ర అభ్యంతరాలను ఎదుర్కొందని రాహుల్ తెలిపారు. కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవులలో గనుల మంత్రిత్వశాఖ 13 ఆఫ్‌షోర్ బ్లాక్‌లకు లైసెన్స్ మంజూరు చేసినప్పుడు ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా మత్స్యకారులు నిరసన చేశారు. అలాగే ఆఫ్‌షోర్ మైనింగ్ వల్ల ముఖ్యంగా కొల్లంలో వినాశకరమైన ప్రభావం చూపుతుందని కేరళ విశ్వవిద్యాలయం లోని అక్వాటిక్ బయాలజీ మరియు ఫిషరీస్ విభాగానికి చెందిన మెరైన్ మానిటరింగ్ ల్యాబ్ (ఎంఎంఎల్) నిర్వహిస్తున్న సర్వేలో వెల్లడైందని రాహుల్ పేర్కొన్నారు. కేరళలో 11 లక్షల మందికిపైగా ప్రజలు చేపల వేటపై ఆధారపడు తున్నారు. ఈ మైనింగ్ వల్ల వారి జీవితాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ మైనింగ్ వల్ల ప్రకృతి వైపరీత్యాల ప్రభావాన్ని అంచనా వేయకుండానే ఉద్దేశపూర్వకంగానే మోడీ ప్రభుత్వం ప్రయివేటు-కి అప్పగించడం ఆందోళకరం అని ఆయన లేఖలో తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రయివేటు- టెండర్లను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని రాహుల్ లేఖలో పేర్కొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మరోమారు కాల్పులు

- ఎన్‌కౌంటర్‌లో మహిళా మావో రేణుక హతం



**రాయ్‌పూర్,మార్చి 31:** సోమవారం ఉదయం ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. రిజర్వ్ గార్డ్ ఆధ్వర్యంలోని భద్రతా దళాల బృందం దంతెవాడ జిల్లాలో బీజాపూర్ సరిహద్దు గ్రామాలైన నెల్గోడ, అకేలి, బెల్నార్‌లోని భైరామ్‌గఢ్ పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. మావోయిస్టులకు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో రేణుక అలియాస్ బాను అనే మహిళా మావోయిస్టు మృతి చెందారు. ఆమె రూ.25 లక్షల రివార్డు ఉన్న దండకారణ్య స్పెషల్ కమిటీకి చెందిన వారిగా భద్రతా దళాలు గుర్తించాయి. ఘటనాస్థలి నుంచి మహిళా మావోయిస్టు మృతదేహంతోపాటు ఇన్సాస్ రైఫిల్, మందు గుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం అక్కడ ఆపరేషన్ కొనసాగుతోంది. దంతేవాడ, బీజాపూర్ జిల్లాల సరిహద్దులోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది యాంటీ-నక్సలైట్ ఆపరేషన్ చేపట్టారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మహిళా మావోయిస్టు మృతి చెందింది. మృతి చెందిన మావోయిస్టు వరంగల్‌కు చెందిన రేణుక అలియాస్ చైతి అలియాస్ సరస్వతిగా గుర్తించారు. ఈమె మావోయిస్టు స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలని.. దండకారణ్య స్పెషల్ జోన్‌లో కమిటీ సభ్యురాలిగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఆమె తలపై రూ.25లక్షలు ఉన్నట్లు- వెల్లడించారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో భారీగా తుపాకులు, పేలుడు పదార్థాలు, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అయితే ఆమె ప్రముఖ నక్సలైట్ శాఖమూరి అప్పారవు భార్య రేణుకగా గుర్తించారు.

# సెలవుల్లో పనిచేసిన రిజిస్ట్రార్ కార్యాలయాలు

- దాదాపు 16 కోట్ల ఆదాయం సమకూరినట్లు అంచనా




**అమరావతి,మార్చి 31:**ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఆది, సోమవారాల్లో సెలవు రోజులైనా కూడా పనిచేశాయి. 2024 -2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మార్చి 30, 31 చివరి రోజులు కావటంతో ఈ రెండు రోజులు కూడా రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో సిబ్బంది ఉగాది పండుగ, రంజాన్ పండుగ రెండు రోజులు కూడా రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చి విధులు నిర్వర్తించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రిజిస్ట్రేషన్లును నిర్వహించారు. శనివారం అమావాస్య కావటంతో ఆదివారం ఉగాది పండుగ రోజు కొన్ని రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఇక సోమవారం రంజాన్ పండుగ రోజు కూడా స్వల్ప సంఖ్యలో రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఉగాది పండుగ రోజున రాష్ట్ర వ్యాప్తంగా 8 కోట్ల రూపాయల ఆదాయం రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా ప్రభుత్వానికి సమకూరింది. ఇందులో 2 కోట్ల ఆదాయం గుంటూరు జిల్లా నుంచి వచ్చింది. సాధారణ రోజుల్లో రోజుకు 30 కోట్లకుపైగా ఆదాయం ప్రభుత్వానికి ప్రతి రోజు రిజిస్ట్రేషన్ల శాఖ నుంచి వస్తుంది. అయితే, ఆ మేర ఆదాయం రాకపోయినప్పటికీ సెలవు రోజుల్లో కొంత మేరకు ఆదాయం వచ్చిన-ల్గ÷టెంది. రెండో రోజున కూడా ఇదే విధంగా 8 కోట్ల వరకు ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆర్థిక సంవత్సరం చివరి రోజులుకావటంతో టాక్స్ రిటర్న్ లో ఆదాయాలు, ఆస్తుల వివరాలు చూపించే వారు రిజిస్ట్రేషన్లు చేయించుకోవటానికి వెసులుబాటు- కూడా ఈ రెండు రోజులు ఇచ్చినట్టుగా తెలుస్తోంది. అయితే, రెండు రోజుల్లో కలిపి.. మొత్తంగా రూ.10 కోట్ల మేర ఆదాయం వచ్చినట్టు-గా తెలుస్తోంది.. సాయంత్రం వరకు రూ.10.90 కోట్ల ఆదాయం వచ్చినట్టు- గణాంకాలు చెబుతున్నాయి.. పూర్తిస్థాయి లెక్కలు తేలే సరికి మరికొంత ఆదయాం సమకూరే అవకాశం ఉందంటు-న్నారు.. మొత్తంగా.. సెలవు రోజుల్లో పనిచేయడంతో రూ.10.90 కోట్ల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు చేరింది.

# కొడాలి నానికి తీవ్ర గుండె సంబంధ వ్యాధి

- హుటాహుటిన ముంబై తరలింపు



**అమరావతి,మార్చి 31:** మాజీ మంత్రి, వైసీపీ నేత కొడాలి నానిని మెరుగైన చికిత్స కోసం ముంబైకి తరలించారు. కొద్దిరోజుల క్రితం కొడాలి నాని తీవ్ర అనారోగ్యానికి గురైన విషయం తెలిసిందే. గత ఐదు రోజులుగా హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు- ఆస్పత్రిలో ఆయన చికిత్స పొందుతున్నారు. గుండెకు సంబంధించిన సమస్యతో మాజీ మంత్రి బాధపడుతున్నారు. ఈ క్రమంలో మెరుగైన వైద్యం కోసం కుటుంబసభ్యులు ఆయనను ప్రత్యేక విమానంలో ముంబైకు బయలుదేరి వెళ్లారు. మెరుగైన చికిత్స కోసం ముంబైకి తరలించినట్లు చెబుతున్నప్పటికీ గుండె సంబంధిత వ్యాధితో పాటు ఇతర ఆరోగ్య సమస్యలు కూడా ఉన్నట్లు సమాచారం. హైదరాబాద్‌లోని ఏఐజి ఆస్పత్రిలో జీర్ణకోస సంబంధిత వ్యాధితో నాని చేరారు. అయితే ఆయనకు గుండె సంబంధిత వ్యాధి ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. గుండెకు సంబంధించి మూడు వాల్వ్ పూడుకుపోయినట్లు తెలుస్తోంది. మాజీ సీఎం జగన్.. హైదరాబాద్‌లోని ఆస్పత్రి వైద్యులతో మాట్లాడిన సమయంలో ఈ విషయాన్ని తెలియజేశారు. దీనిపై హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో ప్రయత్నాలు చేసినప్పటికీ సఫలీకృతం కాకపోవడంతో ఆయనను వెంటనే ఎయిర్ అంబులెన్స్‌లో ముగ్గురు డాక్టర్ల పర్యవేక్షణలో హైదరాబాద్ నుంచి ముంబైకి తరలించారు. చాలా యాక్టివ్‌గా ఉన్న నాని.. ఆ తరువాత జీర్ణకోస సంబంధిత వ్యాధి ఉందంటూ హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చేరారు. అయితే కొడాలి నానిని పూర్తిగా పరీక్షించిన వైద్యులు.. ఆయన గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతు న్నట్లు గుర్తించారు. వెంటనే సర్జరీ చేయాలని భావించారు వైద్యులు. అయితే సర్జరీ క్రిటికల్‌గా మారడంతో మెరుగైన చికిత్స నిమిత్తం ముంబైకు తరలించాలని వైద్యులు సూచించారు. దీంతో ఆయనను ప్రత్యేక ఎయిర్ అంబులెన్స్‌లో సోమవారం ముంబైకు తరలించారు.

# మూడోసారి అధ్యక్షుడినయ్యుయే ఛాన్స్

- జోక్ కాదు..నిజమే చెబుతున్నాను
- అమెరికా అధ్యక్షుడు ట్రంపం సంచలన వ్యాఖ్య



**అమెరికా,మార్చి 31:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండోసారి అధ్య క్ష బాధ్యతలు చేపట్టిన ట్రంప్.. తన పాలన ఎలా ఉంటుందో మరోసారి అందరికీ రుచి చూపిస్తున్నారు. ఈ క్రమం లో ఆయన మూడోసారి కూడా అమెరికా అధ్యక్షుడు కావాలను కుంటున్నారు. తా ను మూడోసారి అమెరికా అధ్యక్షు డిగా ఎన్నిక కావడానికి మార్గా లున్నాయని ఓ న్యూస్ ఛానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ విషయంలో తాను జోక్ చేయడం లేదని వ్యాఖ్యానించారు. ఇంటర్వ్యూలో భాగంగా మరోమారు అధ్యక్షుడు కావాలనుకు ంటు-న్నారా..? అందుకు ఏమైనా వ్యూహాలున్నాయా..? అన్న ప్రశ్న ట్రంప్‌కు ఎదురైంది. ఇందుకు ఆయన సమాధానమిస్తూ.. 'రాజ్యాంగం అనుమతించకపోయినా.. మూడోసారి అధ్యక్షుడు కావడానికి చాలా మార్గాలు ఉన్నాయి. ఈ విషయంలో నేను జోక్ చేయడం లేదు. నన్ను మూడోసారి కూడా అధ్యక్షుడిగా చూడాలని చాలామంది కోరుకుంటున్నారు. అయితే, దాని గురించి ఇప్పుడే మాట్లాడటం తొందరపాటే అవుతుంది. ఆ విషయం మీకు కూడా తెలుసని ట్రంప్ పేర్కొన్నారు.నిజానికి అమెరికా రాజ్యాంగం ప్రకారం ఏ వ్యక్తీ రెండుసార్లకు మించి అధ్యక్ష పదవిని అధిష్ఠించడానికి వీల్లేదు. ట్రంప్ మూడోసారి అధ్యక్షుడు కావాలంటే 22వ రాజ్యాంగ సవరణను మార్చాల్సి ఉంటుంది. దానికి అమెరికా కాంగ్రెస్‌తోపాటు-రాష్ట్రాల ఆమోదం పొందాల్సి ఉంటుంది. అది చాలా కష్టమైన పని. అమెరికా చరిత్రలో ఫ్రాంక్లిన్ రూజ్ వెల్ట్ ఒక్కరే నాలుగుసార్లు అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఇటు-వంటిది జరగకుండా నివారించడానికి 1951లో 22వ రాజ్యాంగ సవరణ తెచ్చారు. అయితే, ట్రంప్ మాత్రం మూడోసారి, వీలైతే నాలుగోసారి కూడా అమెరికాను ఏలాలని కలలు కంటున్నారు. మూడోసారి అధ్యక్ష పీఠాన్ని అధిష్ఠించడంపై ఆయన ఇప్పటికే పలు వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఓ వ్యక్తి రెండుసార్లకు మించి దేశాధ్యక్ష పదవి చేపట్టేందుకు వీలుగా రాజ్యాంగాన్ని సవరించాలంటూ పాలక రిపబ్లికన్ పార్టీ కాంగ్రెస్ (పార్లమెంటు-) సభ్యుడు యాండీ ఓగిల్స్ దిగువ సభలో ఇటీవలే సంయుక్త తీర్మానం ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఇది ఆమోదం పొందితే డొనాల్డ్ ట్రంప్ మూడుసార్లు అధ్యక్ష పదవికి ఎన్నిక కావడానికి వీలు కలుగుతుంది.



## ముస్లిం సహోదరులందరికి పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు.. కాకర్ల



**అక్షర విజేత ఉదయగిరి:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గ ఎంఎల్ఏ కాకర్ల సురేష్ ఉదయగిరి నియోజకవర్గ ముస్లిం సహోదరులందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంతో భక్తి శ్రద్ధలతో కఠినమైన ఉపవాసాలు వుండి ఆ అల్లాహ్ యొక్క కృపకు పాత్రులైన మీకు మంచి జరగాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

## SR 3D వీల్ అలైన్ మెంట్ షోరూం ను ప్రారంభించిన మేకపాటి రాజగోపాల్ రెడ్డి



**అక్షర విజేత ఉదయగిరి:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వింజమూరు పట్టణంలో ఉదయగిరి కావలి నేషనల్ హైవే Hp పెట్రోల్ బంక్ ఎదురుగా నూతనంగా నిర్మించిన sr 3d అలైన్మెంట్ షాపును ఉదయగిరి వైసిపి నియోజకవర్గ సమరకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. sr 3d అలైన్మెంట్ షోరూమ్ నిర్వాహకులు అంకినపల్లి నరసింహారెడ్డి మాట్లాడుతూ అత్యాధునిక టెక్నాలజీతో సుశిక్షులైన నిపుణులచే నాలుగు చక్రాల వాహనాలకు 3d వీల్ అన్లిమెంట్ మరి యు వాటర్ వాష్, ఫోమ్ వాష్,ఎక్స్ టీమర్ వాష్, టెఫ్లాన్ కోటింగ్, సిరామిక్ కోటింగ్, రస్ట్ కోటింగ్, హెడ్లైట్ క్లీనింగ్, వీల్ బ్యాలెన్సింగ్, నైట్రోజన్ ఫిల్లింగ్, మరియు అన్ని కంపెనీల టైర్లు సరసమైన లభించునని కావున పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నా మని చెప్పారు.షాపు ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాజగోపాల్రెడ్డికి నియోజకవర్గ వైసీపీ శ్రేణు లు అపూర్వ స్వాగతం పలికారు.

## పులిచెర్ల నాగిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు



**అక్షర విజేత ఉదయగిరి:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వింజమూరు పట్టణంలో ఉగాది పండుగ పురస్కరించుకుని శ్రీ వేద గాయత్రి దేవాలయ ప్రాంగణం నందు పులిచెర్ల నాగిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం, మహిళలచే కోలాటాలు, భజన కార్యక్రమాలు, నిష్ణాతులైన కవులు దుర్గాప్రసాద్, వెంకటేశ్వర్లు, గోపాల్ రెడ్డి, రాము, రవి, వారి వారి కవితల ద్వారా భక్తులను రంజింపజేశారు. తదనంతరం ప్రముఖ వాస్తు సిద్ధాంతి పూజ్యులు సుబ్రహ్మణ్యేశ్వర రావు పంచాంగ శ్రవణం పట్టించారు. మహిళలు సాంప్రదాయ దుస్తులతో వేసిన కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళలు, వీక్షకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో పులిచర్ల నాగిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ జెడ్పిటిసి పులిచెర్ల వెంకటనారాయణ రెడ్డి, పులిచెర్ల అరుణకుమారి పులిచెర్ల భవ్య , మద్దూరు గోపాల్ రెడ్డి, డేగా. మధు యాదవ్ మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.పులిచెర్ల నారాయణరెడ్డి వారి తమ్ముడు జ్ఞాపకార్థం వింజమూరు పట్టణంలో చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను వీక్షించిన ప్రేక్షకులు చర్చించు కోవడం విశేషం.

## వణ్యప్రానుల దాహర్తిని తీర్చిన అక్కలరెడ్డి నారాయణ రెడ్డి

**నేటిజన్ల ప్రశంశలతో తడిసి ముద్దైన సేవా మూర్తి**



**అక్షర విజేత అనంతసాగరం :** ప్రస్తుతం వేసవి కాలంలో ఎండలు విపరీతంగా కాస్తున్న నేపథ్యం లో వేసవి తాపానికి నోరులేని అటవీ ప్రాంతంలో ప్రస్తుత సంవత్సరం అంతంత మాత్రమే కురిసిన వర్షాల లోపంతో అటవీ వణ్యప్రానుల దాహర్తిని తీర్చేందుకు ఒక అడుగు ముందుకు వేసి వణ్య ప్రాణుల దాహర్తిని తీర్చాడు ఒక మానవతా దృక్పధం కలిగిన వ్యక్తి అక్కలరెడ్డి నారాయణరెడ్డి. అనంతసాగరం మండలం అగ్రహారం గ్రామానికి చెందిన అక్కలరెడ్డి నారాయణ రెడ్డి అటవీ ప్రాంతంలో రోడ్డు వెంబడి ఉన్న నీటి తొట్టి లలో స్వయంగా నీటిని నింపి వణ్య ప్రాణులైన కోతులు పలు రకాల అటవీ ప్రాంత జివాలకు దాహర్తిని తీర్చి తన సహృదయం చాటి చూపారు. ఈ కార్యక్రమం చుసిన పలువురు నేటిజన్లు ఆయనపై ప్రశంసలు వర్షం కురిపించారు.

## ముస్లిం సహోదారులందరికి పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు.. ఆనందరావు msp అధ్యక్షులు వింజమూరు




**అక్షర విజేత ఉదయగిరి :** ముస్లిం సోదరులందరు అత్యంత నిష్టలతో కఠిన మైన ఉపవాసాలతో నిత్యం నమాజులతో నెల రోజులు అల్లాహ్ నామస్మరణలతో గడిపి నేడు రంజాన్ పండుగ జరుపుకుంటున్న ప్రతి ముస్లిం సోదరుడికి పేరు పేరున శుభాకాంక్షలు తెలిపారు

## దాహర్థుల దాహం తీర్చే దిశగా చలివేంద్రం..

**అక్కలరెడ్డి భాస్కరరెడ్డిమరియు అక్కలరెడ్డి నారాయణరెడ్డి స్ఫూర్తి అభినందించదగ్గ విషయం..**



**అక్షరవిజేత,అనంతసాగరం:** అనంత సాగరం మండల పరిధిలోని బి అగ్రహారం గ్రామ వై ఎస్ ఆర్ సీపీ నాయకులు అక్కలరెడ్డి భాస్కరరెడ్డి, అక్కలరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ వేసవికాలం వేసవి తాపానికి అటువైపుగా వెళ్లే పాదచారులు మరియు వాహనదారుల యొక్క దాహార్తిని తీర్చే దిశగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని.. మాజీ పార్లమెంటు సభ్యులు మరియు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రం రెడ్డి రాజమోహన్ రెడ్డి స్ఫూర్తితో ప్రజాసేవకు తాము అన్నివేళలా కట్టుబడి ఉంటామని వారు అన్నారు.ఈ నూతన చలివేంద్ర కార్యక్రమంలో అక్కలరెడ్డి రమణారెడ్డి,మాజీ నీటి సంఘం అధ్యక్షుడు, ఎంపీటీసీ అక్కలరెడ్డి కొండారెడ్డి, మాజీ ఎంపీటీసీ చమికల నాగార్జున మరియు ప్రజలు పాల్గొన్నారు.

# దిద్దు బాటు చర్యలు చేపట్టిన.. కాకర్ల

**అక్షర విజేత ఉదయగిరి:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం లో అధికార పార్టీ నేతల మధ్య వరుస ఘర్షణలతో అప్రమత్తమైన నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నష్ట నివారణ చర్యలు చేపట్టారు. ఇటీవల ఉదయగిరి ఎంపీడీవో కార్యాలయంలో మట్ల రామయ్య, లక్ష్మయ్య పై దాడి చేసిన నల్లి పోగు రాజా లను పార్టీ ప్రధాన కార్యాలయానికి పిలిపించుకొని చర్చలు జరిపి నల్లిపోగు రాజా చే మట్ల సహోదరులకు క్షమాపణ చెప్పించి ఇక నుంచి ఎలాంటి మనస్పర్థలు ఉన్న తన దృష్టికి తేవాలని పార్టీ కోసం మీరందరూ ఐకమత్యంగా ఉండాలని సూచించారు. అలాగే టిడిపి జిల్లా అధికార ప్రతినిధి యారం కిష్టయ్య పై కొండాపురం మాజీ



జెడ్పిటిసి దామా మహేష్ ఎమ్మెల్యే కార్యాలయంలో చేయి చేసుకున్న సంగతి విధితమే. వారి ఇరువురిని కూడా పిలిపించుకొని దామా మహేష్ చే క్షమాపణ చెప్పించి ఇకపై ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా మసలుకోవాలని మీ చర్యల ద్వారా పార్టీ ప్రతిష్ట దెబ్బతింటుందని మండలంలో సమన్వయ కమిటీ ద్వారా స్వయంగా తను చర్చలు జరిపి ఇరు వర్గాలకు అండగా ఉంటానని ఇంతటితో సమస్యను ముగింపు పలికామని నియోజకవర్గంలో నాయకులకు కార్యకర్తలు మధ్య అభిప్రాయ బేధాలు ఉన్న తన దృష్టికి వస్తే పరిష్కరిస్తానని అలా కాకుండా పరస్పర దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు

# బాబు షూరిటీ ప్రజలను మోసం చేయడం గ్యారెంటీ

**ఉదయగిరి వైసిపి ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి**

**అక్షర విజేత ఉదయగిరి:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఉదయగిరి ప్రజలందరికీ విశ్వవాసు నామ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు మరియు ముస్లిం సహోదరులందరికీ పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు గతంలో నేను ముస్లింలకు న్యాయం చేశానని వారికి రంజాన్ తోఫా ఇచ్చానని జగన్ ఇవ్వలేదని ఊరురా ప్రచారం చేసిన చంద్రబాబు ప్రస్తుత రంజాన్ కి ముస్లింలకు రంజాన్ తోఫా ఎందుకు ఇవ్వలేక పోయారని, ముస్లింలకు రంజాన్ తోఫా ఇస్తే వారికి అండగా ఉన్నట్టు కాదని వారి హక్కుగా భావించే వఃక్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పార్లమెంటులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరసన గళం వినిపించిన సంగతి, బిల్లు పెడితే మద్దతు ఇవ్వం అని పార్లమెంట్ సాక్షిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టాండ్ ఏంటో ముస్లిం సోదరులందరికీ తెలుసని వఃక్ బోర్డు సవరణ బిల్లుపై టిడిపి వ్యతిరేకంగా ఓటు వేయగలదా అలా చేసే సాహసం చేస్తుందా అని సవాల్ విసిరారు.మోసపూరిత హామీలతో కూటమి సర్కార్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి14 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని శ్రీలంక చేశాడని అబద్ధాలు ప్రచారం చేసి అసెంబ్లీ సాక్షిగా మీ ఆర్థిక మంత్రి కేవలం 5 లక్షల కోట్లు మాత్రమే అప్పు గత ప్రభుత్వం తీసుకుందని చెప్పడం ద్వారా మీ కుటిల రాజకీయ%శీ% ఏంటో ప్రజలు గ్రహించారని ,వాలంటరీ వ్యవస్థ కొనసాగిస్తా అని మీకు 10000 గౌరవ వేతనం ఇస్తానని ఉగాది రోజున తీపి కబురు చెబుతున్నా అని వాలంటీర్ల జీవితాల్లో చేదును మిగిల్చిన ఘనుడు చంద్రబాబు అని,ఈరోజు రాష్ట్రంలో రైతులకు పెట్టుబడి సాయం కింద గత ప్రభుత్వం కంటే ఎక్కువ ఇస్తానని ఇవ్వకపోగా వారు అప్పులు తెచ్చి రాత్రింబవల్లు కష్టపడి పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర లేక పంటను తగలబెట్టడం రాష్ట్రంలో జరుగుతున్న సంగతి ప్రతి ఒక్కరికీ తెలుసని,సరైన గిట్టుబాటు



ధరలు లేక రైతు అప్పులు పాలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని, మిర్చి ,కంది, మినుము, వరి ,అరటి, టమేటా పంటలకు సరైన ధరలు లేక రాష్ట్రంలో రైతులు జగన్మోహన్ రెడ్డిని గుర్తు చేసుకుంటున్నారు అని, నేను వస్తే ధరలు తగ్గుతా యని అని, నా అనుభవంతో తగిస్తాను అని ఊరురా బాదుడే బాదుడు సభలు పెట్టీ ఇప్పుడు నిత్యవసర వస్తువుల ధరలు గత ప్రభుత్వం కంటే మూడు రెట్లు అధికంగా పెంచి సామాన్య ప్రజల నడ్డి విరిచింది కూటమి ప్రభుత్వం అని , గతంలో ఊరు రా తిరిగి మేము అధికారంలో వస్తే పెట్రోల్ ధరలు తగ్గిస్తానని చెప్పి ఈరోజు దేశంలోనే ఎక్కువ రేట్లు వసూలు చేస్తూ వాహన దారులను మోసం చేయడం బాబుకే చెల్లు అని , పేదవాడికి జబ్బు చేస్తే ప్రస్తుతం హాస్పిటల్ కి వెళ్తే తిరిగి వస్తామో , రామో అనే పరిస్థితి తీసుకు వచ్చింది కూటమి ప్రభుత్వం అని ఆరోగ్యశ్రీ నీ అనారోగ్య శ్రీ గా మార్చి పేదవాడి ఆరోగ్యం పై అశ్రద్ధ చేసింది కూటమి ప్రభుత్వం అని, రాష్ట్రంలో ఉన్న విద్యార్థులకు ఫీజులు చెల్లించక పోవడం, ప్రతి నిరుద్యోగ యువకునికి నిరుద్యోగ భృతి కింద 3 వేల రూపాయలు చొప్పున ఇస్తాను అని చెప్పి మీరు పది నెలలు అవుతున్న ఏ ఒక్క నిరుద్యోగికి ఇవ్వకుండా మోసం చేసింది మీ ప్రభుత్వం అనీ,ఒక్కో విద్యార్థికి 30,000 రూపాయల చొప్పున రాష్ట్రంలో ఎంతమంది విద్యార్థులకు మీరు బాకీ పడి వారిని మోసం చేసారో ప్రజలకు తెలుసని, తొలి సంతకం మెగా డీఎస్సీ అని దాన్ని మూడుసార్లు వాయిదా వేసారని, మీరు నోటిఫికేషన్ విడుదల 16 వేల ఉద్యోగాల్లో 6 వేల ఉద్యోగాలు గత ప్రభుత్వంలో ప్రకటించినవని గుర్తు చేశారు, మహిళలకు ఉచిత బస్సు, డ్వాక్రా రుణాలు అని చెప్పి ఈరోజు కుంటి సాకులు చూపుతూ రాష్ట్రంలో ఉన్న మహిళలను మోసం చేసింది ఈ కూటమి సర్కార్ అని , పెన్షన్ దారుల భారం తగ్గించడానికి వృద్ధులను వికలాంగులను మెడికల్ టెస్ట్ పేరుతో సుదూరంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులను తిప్పుతూ వారికి నిత్యం నరకం చూపిస్తున్నది వాస్తవం కాదా అని,ఈ కుటమీ సర్కార్ కి తెలిసింది గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను పేర్లను మార్చడం , గత ప్రభుత్వం నిర్మించిన ప్రభుత్వ భవనాలకు పేర్లు తొలగించడం,గత ప్రభుత్వం రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేయడం, వాటి నిర్మాణాలు కొనసాగించకపోవడం, కేంద్రప్రభుత్వం మెడికల్ సీట్లు కేటాయిస్తున్నా అందుకు ఈ కూటమి ప్రభుత్వం అంగీకరించక పోవడం వాస్తవం కదా అని, ప్రభుత్వానికి ఆదాయంలో ప్రధాన భూమిక పోషించబోయే పోర్టులను ప్రైవేటుపరం చేయడం, ఊరు వాడ మద్యం ఏరులై పారించడం తప్ప ఈ కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదని పార్టీ వ్యవస్థాపక దినోత్సవం రోజున ఎవరైనా వాస్తవాలు మాట్లాడతారని కానీ అందుకు భిన్నంగా చెప్పిన సూపర్ సిక్స్ అమలకు చేయకపోగా అధికారంలో వచ్చిన పది నెలల్లో 104 హామీలు అమలు చేశామని అబద్ధాలు చెప్పారని, ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకే చేతులెత్తేసిన చంద్రబాబు రాష్ట్రంలో వున్న మూడు ప్రాంతాలకు మూడు ఉపగ్రహాలు తయారు చేస్తాం అనీ చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు త్వరలోనే ఉదయగిరి నియోజకవర్గంలో ట్రస్ట్ ఏర్పాటు చేసే ఆలోచన ఉందని అతి త్వరలో కార్యరూపం దాలుస్తుందని మరో మారు నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్కరికి విశ్వవాసు నామ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు మరియు ముస్లిం సహోదరులందరికీ పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు

# ప్రభుత్వ భూములు స్వాహ చేస్తున్న భూ ఆక్రమదారులు..

**పెద్దాయన పేరు అడ్డుపెట్టుకొని అక్రమణకు పునాదులు వేస్తున్న భూ రాభందులు..**

**అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** మర్రిపాడు మండల పరిధిలోని సింగణపల్లి రెవిన్యూ 43,42సర్వే నెంబర్ రాయలసీమ టూ రాజధాని నేషనల్ హైవే రహదారి అనుకోని ఉన్న విలువైన ప్రభుత్వ పశువుల మేత పోరంభోకు భూములను సుమారు 17 ఎకరాల ప్రభుత్వ భూములను ప్రభుత్వ రెవెన్యూ కార్యాలయం సెలవు పని దినాలను అడ్డుపెట్టుకొని ఏంచెక్క



చదును చేస్తున్నారు. విషయం తెలుసుకున్న పలువురు ఏమిటి ఈ ఆక్రమణ అని అడగగా పెద్దాయన పేరు చెప్పి పెద్దాయన మనుషులం అంటూ అధికారుల ను భయభ్రాంతులకు గురిచేస్తూ పెద్దాయనకు ఉన్న మంచి పేరును కాస్త అక్రమాదారుల యొక్క స్వార్థనికి వాడుకుంటూ మచ్చ తెచ్చే విధంగా చేయడం మంచి పద్ధతి కాదని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.గతంలోకూడా ఇదే రెవెన్యూ లో 150ఎకరాలు పైగా ఇదే విధంగా చేయడం పలు అనుమానాలకు ద్రోవ తీస్తున్న నేపథ్యంలో దీనిపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు...





**అక్షర విజేత కోటనందూరు:** కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం, కోటనందూరు మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు ముస్లిం సోదరులు జరుపుకున్నారు. పాత కొట్టాం గ్రామంలో షేక్ నవాబ్ జానీ ఆధ్వర్యంలో రంజాన్ వేడుకలు జరగగా, బొద్దవరంలో కూడా రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కోటనందూరు మస్జిద్ ఏ రసూల్ మసీదులో కమిటీ ప్రెసిడెంట్ షేక్ మీరాబాయి ఆధ్వర్యంలో ఘనంగా రంజాన్ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ దంతులూరి చిరంజీవిరాజు, ప్రముఖ వ్యాపారవేత్త తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు వెలగా వెంకటకృష్ణారావు, మాజీ సర్పంచ్ బోడపాటి సత్యనారాయణ,ఎల్ ఎస్ ఎన్ మూర్తి, చింతకాయల రవి,జనసేన నాయకుడు అంగారెడ్డి రాజశేషు, హై స్కూల్ చైర్మన్ చందక శ్రీను,పల్లా రామకృష్ణ లు విచ్చేసి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశం లౌకిక రాజ్యమని, ఇక్కడ అన్ని మతాలు సమానంగా ఉంటాయని, హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ ఒకరినొకరు గౌరవించుకోవాలని, సనాతన ధర్మంలో హిందూ, ముస్లిం,క్రైస్తవులు,ఐక్యతతో ఉండడం ఒక భాగమని తెలియజేశారు. అనంతరం ముస్లిం సోదరులు రంజాన్ ప్రార్థనలు ఘనంగా నిర్వహించుకుని ఒకరిని ఒకరు అలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా షేక్ మీరాబాయి మాట్లాడుతూ నెల రోజుల కఠిన ఉపవాస దీక్షలు తరువాత ఈరోజు మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేసి దీక్షలు విరమిస్తామనీ, ఈ రంజాన్ పురస్కరించుకొని పేదలకు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ రఫీ, సెక్రెటరీ షేక్ దర్గా మదీనా,ట్రెజరర్ పటాన్ హుస్సేన్, మహమ్మద్ ఖాన్, మహమ్మద్ రెహ్మాన్,పటాన్ నాగూర్,వల్లిబాబు, అలాం, కలాం, బిళ్లనందూరు నాగూర్ సాహెబ్, అల్లిపూడి మీరా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పరుశురాం ఆలయ మొదటి వార్షికోత్సవంలో ఉదయగిరి ఎమ్మెల్యే దంపతులు

**అక్షర విజేత ఉదయగిరి :**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వింజమూరు మండలం గుండెమడగుల గ్రామంలో గాలి వంశస్థుల చేత నిర్మించిన శ్రీ పరుశురాం ఆలయ మొదటి వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే కు శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశేష సంఖ్యలో భక్తులు హాజరయ్యారు







# జర్నలిజం అంటే సేవకు ప్రతిరూపం..

**యువ జర్నలిస్టులకు మార్గదర్శకంగా ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట సభ్యులు.**
**జిల్లా కలెక్టర్ నుంచి ఉగాది పురస్కారం**
**ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు, ఏపీ రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఏచూరి శివ సూచనలే మార్గదర్శకం**



**అక్షర విజేత చిలకలూరిపేట:** జర్నలిజంలో ఉత్తమ సేవలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిలకలూరిపేటకు చెందిన జర్నలిస్టు ఏపీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ మెంబర్ చిలకలూరి పేట అనుబంధ సంస్థ ప్రెస్ క్లబ్‌చేసిన సేవకు గాను "అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ , క్లబ్ సభ్యులకు ఉగాది పురస్కారం" లభించింది. ఆదివారం జిల్లా కలెక్టర్ నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అరుణ్ మరియు ఎంపీ కృష్ణదేవరాయులు ఎమ్మెల్యే అరవింద బాబు చేతుల మీదుగా అశోక్ కుమార్ ఉగాది పురస్కారం మరియు సన్మానాన్ని పొందారు. పల్నాడు జిల్లా మొత్తం మీద చిలకలూరిపేట కే ఈ అదృష్టం దక్కింది. ప్రజల సమస్యలను వినిపించడం, వాటికి పరిష్కార మార్గాలను సూచించడం, అవసరమైతే సహాయం చేయడంఇవన్నీ ఒక జర్నలిస్టు బాధ్యతల్లో భాగమని ఎప్పటికప్పుడు పేర్కొంటూ, ఆ దిశగా జర్నలిస్టులు ముందుకు రావాలని పిలుపునిస్తుంటారు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి. సుబ్బారావు, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు ఏచూరి శివ, కేవలం వార్తలను అందించడమే కాకుండా, ప్రజలకు అండగా నిలిచి, వారి కష్టాలను పరిష్కారం చూపాలనే నిబద్ధతతో ఆయన మాటల్లో వ్యక్తమౌతూ ఉంటుంది.

**యువ జర్నలిస్టులకు మార్గదర్శకులుగా..**

ఈ మాటలను త్రికరణ శుద్ధిగా నమ్మి, ఆచరణలో పెట్టిన చిలకలూరిపేట కు చెందిన ప్రెస్ క్లబ్ సభ్యులు మరియు అధ్యక్షులు యువ జర్నలిస్టు అడపా అశోక్ కుమార్ పలు నిరంతర సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రజలకు సహాయంగా నిలవడమే కాకుండా, సహజర్నలిస్టులకు మార్గదర్శకులుగా చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా, పల్నాడు జిల్లా ఏపీడబ్ల్యూజే కార్గవర్గ సభ్యుడుగా ఉంటూ ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట సభ్యుల సహకారతో వారు అందిస్తూన్న స్ఫూర్తి తో ముందుకు సాగుతున్నాడు. అదే పట్టుదల, అదే నిబద్ధత ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఏపీడబ్ల్యూజే అనుబంధ సంస్థ నేడు జిల్లా స్థాయిలో గౌరవాన్ని పొందేలా చేసింది. ప్రెస్ క్లబ్ చిలకలూరి పేట అధ్యక్షులుగా చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి పల్నాడు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా "సేవా పురస్కారం" అందుకున్నారు. ఈ గౌరవాన్ని పొందడం ద్వారా నేడు ఆయన ఎంతోమందియువజర్నలిస్టులకు మార్గదర్శకుడిగా నిలుస్తున్నాడు.

**కరోనా నుంచి విజయవాడలో వరదల వరకు...**

కరోనా విపత్కర పరిస్థితులో ప్రజలు బయటకు రావడానికే బయపడుతున్న వేళ అడపా అశోక్ తన ప్రెస్ క్లబ్ మిత్రుల సహకారంతో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ప్రజలకు మాస్కులు పంపిణీ మొదలు, పేదల ఇళ్ల వద్దకే వెళ్లి నిత్యాసరాలు పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ ఇచ్చే పిలుపుకు స్పందిస్తూ సేవా కార్యక్రమాలు చేపడుతునే పలు సందర్భాల్లో పేదలకు దుప్పట్ల పంపిణీ, వృద్ధాశ్రమాల్లో అన్నదానాలు నిర్వహించారు. పట్టణ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా మెక్కలు నాటడాన్ని ఉద్యమంలా ప్రారంభించారు. ఇటీవల విజయవాడను కుదిపేసిన వరదల్లో ప్రెస్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ద్వారా వరద బాధితులకు నిత్యాసరాలు, భోజనం, మంచినీటి బాటిల్స్ పంపిణీ చేశారు.

**జర్నలిజం అంటే సేవకు ప్రతిరూపం..**

ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షులు అధ్యక్షులు అడపా అశోక్ కుమార్, సెక్రటరీ షేక్ దరియావలి మరియు సభ్యులు జర్నలిజాన్ని కేవలం వృత్తిగా కాకుండా, సేవారూపంగా తీసుకుని, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, తన సామర్థ్యాల మేరకు వారి జీవితాల్లో మార్పును తీసుకురావాలని ప్రయత్నిస్తున్నాడు. వీళ్ళ ఈ సేవా దృక్పథం నేటి యువ జర్నలిస్టులకు స్ఫూర్తిగా నిలుస్తోంది. ఈ పురస్కారం కేవలం ఒక గౌరవమే కాదు, జర్నలిజం అంటే కేవలం వార్తలు రాయడం మాత్రమే కాదని, అది సమాజానికి చేయూత ఇచ్చే ఒక శక్తివంతమైన సాధనమని అందరికీ తెలియజెప్పే గుర్తింపుగా నిలుస్తుంది. ఈ సందర్భంగా అడపా అశోక్ మాట్లాడుతూ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు పలు సందర్భాల్లో ఇచ్చే ఉపన్యాసాలే తనకు ప్రేరణ అని తెలిపాడు. తన సంఘ సభ్యుల సహకారంతోనే ఈ సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. అనంతరం సెక్రటరీ దరియా వలి మాట్లాడుతూ సేవ చేయడం గొప్ప వరమని అది మా అధ్యక్షులు సహకారం మరియు సభ్యుల సహకారంతో పేదవారికి తమ వంతు సహాయం చేస్తున్నామని తెలిపారు రాబోవు రోజుల్లో కూడా ఇలానే మా సహకారం పేద ప్రజలకు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు . ఈ విజయాన్ని పురస్కరించుకుని అడపా అశోక్ కుమార్ తన సేవా మార్గంలో మరింత దృఢంగా ముందు కు సాగాలని, ప్రెస్ క్లబ్ సభ్యుల సహకారంతో ఇంకా గొప్ప సేవా కార్యక్రమాలను చేపట్టి మరెందరికో ప్రేరణగా నిలవాలని ఆకాంక్షించారు.

# కొత్త సంవత్సరంలో మీ అందరి ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరాలి..

**ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పంచాంగ శ్రవణం...**

**అక్షరవిజేత,భీమవరం :** భీమవరం ఎమ్మెల్యే అంజి బాబు క్యాంప్ కార్యాలయంలో ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం నిర్వహించారు. పండితులు యామిజాల కృష్ణ శర్మ పంచాంగ శ్రవణం చెప్పారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో మీ అందరి ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరాలని కోరుకుంటున్నానని, మీరు తలపెట్టిన ప్రతి పని విజయవంతమవ్వాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. కూటమి నాయకులు,కార్యకర్తలు అభిమానులు, వీర మహిళలు పాల్గొన్నారు.





# జిల్లా అన్ని రంగాలలో పురోగమించాలి...





**భీమవరంలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు....**
**జిల్లా కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యేలు అంజిబాబు, సత్యనారాయణ, జిల్లా ఎస్పీ నయీం అస్మి...**

**అక్షరవిజేత,భీమవరం :** విశ్వావసు నామ నూతన సంవత్సరంలో జిల్లా అన్ని రంగాలలో పురోగమించి అందరి జీవితాలలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఆదివారం విష్ణు ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను నిర్వహించారు. జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ ఉగాది పచ్చడిలో తీపి, చేదు, పులుపు, ఉప్పు, కారం, వగర, ఎలా అయితే ఉంటాయో మన జీవితంలో వచ్చే మంచి, చెడులను సమానంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఉగాది పర్వదినం రోజున భగవంతుడు, మావుళ్ళమ్మ తల్లి ఇచ్చిన ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలు ఆనందంతో అష్టైశ్వర్యాలతో ఆరోగ్యంతో వ్యాపారాల అభివృద్ధితో ముందుకు సాగాలని అన్నారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ విశ్వావసు నామ ఉగాది సందర్భంగా అన్ని రంగాల వారికి శుభం కలగాలని ఆకాంక్షిస్తున్నానని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నరని అన్నారు. ఇంత వైభవంగా ఉగాది వేడుకలు నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి జిల్లా ప్రజలందరికీ విశ్వావసు నామ ఉగాది పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు. ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, రాష్ట్ర కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు మాట్లాడారు. ముందుగా ఘనాపాటి ఈమని రామచంద్ర పంచాంగ శ్రవణం వినిపించారు. పలువురు కవులు కవి సమ్మేళనం నిర్వహించి ఆహుతులను ఉత్సాహ పరిచారు. కవి సమ్మేళనంలో భీమవరంకి చెందిన డి రామ నాగేశ్వర రావు, పంపన సాయిబాబు, చిరావూరి లక్ష్మీనారాయణ, కాళ్లకూరిశర్మ వేదికపై వారి చూపిన సాహిత్య పట్టమను అభిమానులను, అహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం కవులను,కళాకారులను,సంఘ సేవకులను సత్కరించారు.

# భీమవరపుకోట గ్రామంలో చలివేంద్రం ప్రారంభం....



**అక్షర విజేత కోటనందూరు:** కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు మండలం, భీమవరపుకోట గ్రామంలో వైష్ణవి ఆగ్రో ఇండస్ట్రీస్ అధినేత, ప్రముఖ వ్యాపారవేత్త పోపూరి రాజారావు ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని లోవ దేవస్థానం చైర్మన్ పెంటకోట భాస్కర్ సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ కోటనందూరు, ఎస్ఆర్ పేట, గన్నవరం మెట్ట వరకు ప్రతిరోజు వందల మంది ప్రయాణాలు కొనసాగిస్తుంటారని, వీరి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశానని తెలియజేశారు. భాస్కర్ మాట్లాడుతూ చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రయాణికులు దాహం తీరుస్తున్న రాజారావు ను అభినందిస్తూ గ్రామాల్లో ఇటువంటి మంచి కార్యక్రమాలు చేయడానికి యువత ముందుకు రావాలని సూచించారు. చలివేంద్రంలో మొదటి రోజు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ ని, జోగు బాబులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాండవ జలాశయం వైస్ చైర్మన్ మేడపురెడ్డి జోగుబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు అల్లంపల్లి నరసింహమూర్తి, పృథ్వి, పెతకంశెట్టి బుచ్చిబాబు, బుద్దా వెంకటరావు, మాకవరపాలెం పోతురాజు, పంచాయతీ సెక్రెటరీ భవాని తదితరులు పాల్గొన్నారు.

# మావుళ్ళమ్మదర్శనంతో పాటు రెండు పసుపుకొమ్ములు, ఒక నాణెం,కుంకుమ,ప్రసాదం...

**అష్టావధానం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అంజి బాబు...**



**అక్షరవిజేత,భీమవరం :** ఉగాది పర్వదినాన భక్తులకు శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి దర్శనంతో పాటు రెండు పసుపు కొమ్ములు, ఒక నాణెం, కుంకుమ, ప్రసాదం అందించడం శుభ పరిణామమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. బ్రహ్మశ్రీ వారణాసి లక్ష్మి నరసింహమూర్తిచే విశ్వావసు నామ సంవత్యర పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రముఖ జ్యోతిష్యవేత్త బ్రహ్మశ్రీ ర్యాలీ కృష్ణప్రసాద్ సిద్ధాంతిని సత్కరించారు. వాగ్భూషణ్ అవధాని కళాధర యర్రంశెట్టి ఉమా మహేశ్వరరావు, సంచాలకులు దాయన సురేష్ చంద్రాజీ ఆధ్వర్యంలో అష్టావధానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అష్టావధానం కార్యక్రమంలో ఎమ్మెల్యే అంజిబాబు పాల్గొని మాట్లాడారు. విశ్వావసు ఉగాది శుభ సంవత్సరం ప్రజలందరికీ సిరిసంపదలు కలగాలని, అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్, ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ మద్దిరాల మల్లికార్జున శర్మ తదితరులు పాల్గొన్నారు.

# డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముమ్మరంగా ఏర్పాట్లు



**అక్షర విజేత ఉదయగిరి:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వింజమూరు పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో 4వ తేదీ ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్య ప్రకాష్ చేతుల మీదుగా వింజమూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా కిడ్నీ బాధితుల సౌకర్యార్థం డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంబిచుటకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో డోజర్లతో మట్టిని లేవలింగ్ చేయడం , ఆసుపత్రి లో శానిటైజేషన్ మొదలగు కార్యక్రమాలు చేపడుతున్నారు. ఉదయగిరి నియోజకవర్గం లో కిడ్నీ పేషెంట్లు అత్యధికంగా ఉండడంతో డయాలసిస్ కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా తమ నియోజకవర్గంలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు కావడంపై ఎంఎల్ఏ కాకర్లను ప్రజలు అభినందిస్తున్నారు.. ఈ కార్యక్రమం లో వనిపెంట. సుబ్బారెడ్డి, మాజీ సొసైటీ ఛైర్మెన్ జూపల్లి రాజా, చేబ్రోలు వసంత రావు తదితరులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేటలో ఘనంగా రంజాన్ ప్రార్థనలు

**పది లక్షల రూపాయల చెక్కును అందజేసిన జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ అధినేత వైసిపి నాయకులు జాన్ సైదా**



**అక్షర విజేత చిలకలూరిపేట:** రంజాన్ పండుగ సందర్భంగా చిలకలూరిపేట పట్టణం అడ్డరోడ్డు ఈద్గా వద్ద వేలాది మంది ముస్లిం సోదరులు రంజాన్ ఈద్ నమాజును చదువుకున్నారు. వక్ఫ్‌బోర్డు సంబంధించిన ఇష్యుపై నల్ల బ్యాడ్జీలతో ముస్లింలు తమ నిరసన వ్యక్తం చేశారు. చిలకలూరిపేట పట్టణంలో కబ్రస్తాన్ స్థల కొనుగోలుకు గాను వైఎస్ఆర్సిపి నాయకుడు జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ చైర్మన్ జాన్ సైదా 10 లక్షల రూపాయల చెక్కును అంజుమన్ కమిటీ అధ్యక్షుడు జాన్ పీరా కు వేలాదిమంది ముస్లింల సమక్షంలో అందజేశారు. చెక్కు అందజేసిన జాన్ సైదా కు అంజుమన్ కమిటీ నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు

# ప్రేమ దయ సహనం సంతోషాల కలయికే రంజాన్

**మండల వ్యాప్తంగా ఘనంగా రంజాన్ వేడుకలు**



**అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** ప్రేమ..దయా..సహనం.. సంతోషాల కలయికే రంజాన్ వేడుకలని ముస్లిం మత పెద్దలు పేర్కొన్నారు సోమవారం నాడు మండల పరిధిలోని మర్రిపాడు అల్లంపాడు పల్లవోలు చుంచులూరు కదిరినేనిపల్లి కృష్ణాపురం నందవరం చిలకపాడు తదితర గ్రామాలలోని దర్గాలలో పవిత్రమైన రంజాన్ ప్రార్థనలను నిర్వహించారు. ముస్లిం సోదరులు మసీదులో సామూహిక ప్రార్థనలకు వేదిక ఏర్పాటు చేసుకొనిస కుటుంబ సమేత పెద్ద ఎత్తున ప్రార్థనలకు తరలివచ్చారు. రంజాన్ పండుగ మానవులకు మార్గదర్శకం సత్యాన్ని తెలిపే ఉపదేశం అన్నారు ముస్లిం సోదరులు ఈ పర్వదినాన్ని జరుపుకొని మత సామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు వరుణ దేవుడు కరుణించి చక్కగా వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండి ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని మత పెద్దలు ప్రార్థనలు చేశారు జీవించాలని మత పెద్దలు ప్రార్థనలు చేశారు ప్రార్థనలు అనంతరం ముస్లిం సోదరులు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు

# ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు .. ఎమ్మెల్యే అంజిబాబు...



**అక్షరవిజేత,భీమవరం :** భీమవరం నియోజక వర్గ ప్రజలకు రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరంలో ప్రజలకు శుభం కలగాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలతో రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఈ ఏడాది మరింత సమర్థంగా ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందిస్తుందని వెల్లడించారు.

# మానవాళి హితాన్ని ఆకాంక్షించే పవిత్రమయిన రంజాన్ .. ఎమ్మెల్యే అంజిబాబు...



**అక్షరవిజేత,భీమవరం :** మానవాళి హితాన్ని ఆకాంక్షించే పవిత్రమయిన రంజాన్ పర్వదినాన్ని అత్యంత భక్తి ప్రపత్తులతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నానని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం నియోజక వర్గ ముస్లిం సోదర, సోదరీమణులకు ఎమ్మెల్యే అంజిబాబు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరికి సన్మార్గాన్ని చూపించి దేవుని యందు భక్తి విశ్వాసాలను కల్గించే పవిత్ర పర్వదినం రంజాన్ అని అన్నారు. రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటున్నానని, ఖురాన్ అవతరించిన పవిత్ర మాసం ఇది అని, ఉపవాస దీక్షలు ముగించి ఈదుల్ ఫితర్ వేడుకకు సన్నద్ధమవుతున్న ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు.

విజేత
మంగళవారం 01 ఏప్రిల్ 2025
హైదరాబాద్

# ఆంధ్రప్రదేశ్





## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ ఛైర్మన్గా కృష్ణారావు....



**అక్షర విజేత కోటనందూరు:** కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం, కోటనందూరు మండలం కోటనందూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ నియామకం జరిగింది. మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు సూచనలు మేరకు ప్రభుత్వ విఫ్ యనమల దివ్య అభివృద్ధి కమిటీని నియమించారు. ఛైర్మెన్ గా ప్రముఖ వ్యాపారవేత్త, తెలుగుదేశం పార్టీ యువనాయకుడు వెలగా వెంకట కృష్ణారావుకు నియమించారు. వైస్‌ఛైర్మెన్‌గా అల్లిపూడి మాజీ సర్పంచ్ చింతకాయల కొండబాబును ఎంపిక చేసారు . డైరెక్టర్లు గా ఎస్సీ (మాల) సామాజిక వర్గం నుంచి కేఈ చిన్నయ్యపాలెం నకు చెందిన ముప్పం సుభాషిణి,మాదిగ సామాజిక వర్గం నుంచి సూరపురాజుపేటకు చెందిన గంటేడ లోవరాజు, బీసీ సామాజిక వర్గం (కొప్పుల వెలమ) జగన్నాధపురానికి చెందిన గుడివాడ భవానీలను నియమించారు.వెలగా కృష్ణారావు నేతృత్వంలో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ నియామకంపై మండల టీడీపీ నాయకులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. నూతన కమిటీకి మండల తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ గాడి రాజబాబు, మాజీ ఎంపీపీ దంతులూరి చిరంజీవి రాజు,కృష్ణారావు అభిమానులు,పార్టీకార్యకర్తలు,నాయకులు, అభినందనలు తెలియజేశారు.

## పండుగలు సమాఖ్య భావాలను పెంపొందిస్తాయి...



**అక్షరవిజేత,భీమవరం** :పండుగలు సమాఖ్య భావాలను పెంపొందిస్తాయని సంఘ సేవకుల చెరుకువాడ రంగసాయి అన్నారు. రంజన్ పర్వది నాన్ని పురస్కరించుకుని నరసయ్య అగ్రహారంలో జరిగిన నమాజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుని రంజన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంగసాయి మాట్లాడుతూ నెల రోజుల ఉపవాస దీక్ష ముగిసింది ని, ప్రపంచ వ్యాప్తంగా రంజాన్ పర్వదినం కన్నుల పండువగా జరుగుతోందని, అన్ని మసీదుల్లో సామూహికంగా నమాజులు జరుగుతున్నాయన్నారు. ముస్లిం కమిటీ నాయకులు షేక్ రబ్బానీ, ఈ ఎండి నౌషాద్,షేక్ అన్సారీ,ఎండి సాబు,ఎండి ఖలీల్,ఎండి పిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాలు ఆరోగ్యానికి మేలు ..





**అక్షరవిజేత,భీమవరం :** చేనేత వస్త్రాలు ఆరోగ్యానికి మేలని, పూర్వ కాలంలో అన్ని కూడా చేనేత వస్త్రాలపై ఆధారపడే వారిని, నేడు చేనేత కార్మికులు దుస్థితి పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం వీరికి సంపూర్ణ రాయితీ తోపాటు 20 శాతం విద్యుత్ ఉచితంగా అందించడం గొప్ప విశేషమని సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి అన్నారు. చేనేత వస్త్రాల వాడకంపై ఇంటింటికి ప్రచార భేరి కార్యక్రమాన్ని శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో అప్కో సహకారంతో నిర్వహించారు. ప్రస్తుతం చేనేత వస్త్రాలపై అవగాహన పెంపొందించాలని, ప్రతి అపార్ట్ మెంట్ వద్ద ఎగ్జిబిషన్ అండ్ సెల్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. న్యాయవాది ఉండపల్లి రమేష్ నాయుడు, భట్టిప్రోలు శ్రీనివాసరావు, వీరవల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పరిశ్రమలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని, చేనేత వస్త్రాలను వాడలని అన్నారు. అప్కో మేనేజర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది 30 శాతం డిస్కౌంట్ అందిస్తుందని, స్వచ్ఛంద సంస్థలు ప్రచారం చేయడం ఒక స్ఫూర్తి అని అన్నారు.ద

## వేంకటేశ్వర స్వామి వారికి 8 గ్రాముల బంగారం అందజేత



**అక్షరవిజేత,భీమవరం:** భీమవరం జెపి రోడ్డులోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలోని స్వామి వారికి దాతలు 8 గ్రాముల బంగారం విరాళంగా అందించారు.సోమవారం భీమవరం మండలం రాయలంకు చెందిన వల్లభ రమేష్, లక్ష్మి కుమారి వారి కుమార్తె అనూష, కుమారుడు భార్గవ్ సాయిలు 8 గ్రాముల బంగారాన్ని విరాళంగా అందించారని ఆలయ చైర్మన్ మంతెన రామ్ కుమార్ రాజు, ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు. అనంతరం దాతలను సత్కరించారు.

## మహర్షి రమణ కు సన్మానం...





**అక్షర విజేత కోటనందూరు:** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనం దూరు మండలం కోటనందూరు గ్రా మం మహర్షి రమణ మరియు తనయుడులకు తమిళ నటుడు ఇళయ దళపతి విజయ్ స్థాపించిన తమిళగ వెట్రిగ కళగం పార్టీ ఆధ్వర్యంలో దిండిగల్ సమీపంలో రెడ్డియార్ ఛాత్రంలో ఏర్పాటు చేసిన వేసవి మజ్జిగ పంపిణీ కేంద్రం ఆదివారం ప్రారంభం చేస్తుండగా నన్ను(మహర్షి రమణ).. నన్నీ(మా అబ్బాయి)లని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కండువా వేసి సన్మానం చేసిన్నారు.

# అలరించిన ఉగాది కవి సమ్మేళనం....

**శ్రోతులను మైమరిపించిన కవి పరబృతముల కవిత పద్యాలు...**



**అక్షరవిజేత,భీమవరం :** శ్రీరామరాజ భూషణ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో భీమవ రం శ్రీమహిషాసుర మర్దిని భీమేశ్వర స్వామి దేవస్థానంలో చేపట్టిన ఉగాది కవి సమ్మేళనం అందరినీ ఆకట్టుకుంది.కవి పరబృతములు బ్రహ్మశ్రీ కందుకూరి రామకృష్ణ సూర్యనారాయణ, ఆచార్య, డా ఎస్టివి రాజగోపాలాచార్యులు, బ్రహ్మశ్రీ చిలకమర్తి సుబ్రహ్మణ్య శాస్త్రి, ఇందుకూరి వెంకట లక్ష్మీపతిరాజు,డా జి రామకృష్ణంరాజు,సరికొండ నరసింహరాజు, పెరవలి మహాలక్ష్మీ భ్రమరాంబ, అల్లూరి రవివర్మలు వారి కవిత్రియాలను గుళిపించారు.ఆద్యంతం చూపరులను కట్టిపడేశారు. ముందుగా డా సిరియాల గౌతమ్, డా కోసూరి రామలక్ష్మి, డా యిర్రింకి లక్ష్మి, డా ప్రియాంక వర్మ, డా ప్రియాంక చుండూరి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు నడింపల్లి వెంకట్రామరాజు, రాయప్రోలు భగవాన్ మాట్లాడుతూ తెలుగు సంప్రదాయాలను, తెలుగు మూలాలను మర్చిపోకుండా వేడుకలను నిర్వహిస్తునామని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, సిరి సంపదలతో తూలతూగాలని అన్నారు. కార్యక్రమంలో సాహిత్య పరిషత్ సభ్యులు మంతెన రామకుమార్ రాజు భట్టిప్రోలు శ్రీనివాసరావు, రాయప్రోలు శ్రీనివాసమూర్తి, డా " కాత్రేడ్డి సత్యనారాయణ, బొండారాంబాబు,కొండేటి శివకుమార్,నడింపల్లి మహేష్,దాసరి అమర మోహన్, సాహిత్యఅభిమానులు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై సిబిఐ విచారణ జరిపించాలని భీమవరంలో క్రైస్తవసంఘాలు భారీ ర్యాలీ...





**అక్షరవిజేత,భీమవరం:** క్రైస్తవ దైవజనుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సిబిఐ దర్యాప్తు విచారణ జరిపిం చాలని భీమవరంలో క్రైస్తవ సంఘాలన్నీ ముక్తకంఠంతో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి ఆదివారం సాయంత్రం స్థానిక లూథరన్ హై స్కూల్ గ్రౌండ్ నుంచి ప్రకా శం చౌక్ మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు అనంతరం లూథరన్ హై స్కూల్ గ్రౌండ్ నందు సభ ఏర్పాటు చేశారు ఈ సభలో పలువురు దైవజ నులు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై పలు అనుమానాలు వ్యక్తమవు తున్నాయని వారు తెలిపారు అనంతరం దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా సుం దర్ కుమార్ మరియు వైఎస్ ఆర్సిపి నాయకులు చిగురు పాటి సందీప్ మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మృతి పై దర్యాప్తు వేగవంతం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాస్టర్స్ కందికట్ల.జోహన్ ఎస్ ఎస్.డానియల్ పుష్పరాజ్ కొండేటి సురేష్, ఎస్.నాని బాబు గంటా.రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## అవినీతి పునాదిపై స్థాపించిన పార్టీ వైఎస్ఆర్ సిపి

**జనసేన ప్రోగ్రామింగ్ కమిటీ అధ్యక్షులు కౌలూరి సత్తిబాబు**



**అక్షర విజేత, దేవరపల్లి:** అవినీతి పునాదులపై ఏర్పడ్డ పార్టీ వైఎస్ఆర్సిపి అని జిల్లా జనసేన ప్రోగ్రామింగ్, కమిటీ అధ్యక్షులు కవులూరు సత్తిబాబు అన్నారు. ఇటీవల జనసేన పార్టీపై సాక్షి పత్రికతో పాటు ఎన్టీవీ లో వచ్చిన కథనాలపై సోమవారం ఆ పార్టీ నాయకులు స్పందించారు. సాక్షి మీడియా కావాలని గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీపై తప్పుడు వార్తలు ప్రచారం చేసి ముక్కలు చేయాలని చూస్తుందని జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి ఆవు పాడు సర్పంచ్ అచ్యుత సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. సోమవారం నల్లజర్ల మండలం కాకర్ల కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జనసైనికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కవులూరు సత్తిబాబు మాట్లాడుతూ విజయవాడ వరద బాధితులకు సేకరించినవిరాళాలలో అవినీతి జరిగిందని తప్పుడు వార్తలు ప్రచారం చేస్తూ ఆనందం పొందుతున్నారని. వరద బాధితుల నిమిత్తం సేకరించిన బియ్యం జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి నాయకులకు తెలియపరచి అవి పంపకానికి పనికి రాకుండా పాడైన సందర్భంలో వాటిని ప్రైవేట్ వ్యక్తికి విక్రయించి ఆ సొమ్మును పార్టీ అధిష్టానానికి ఏప్రిల్ 20వ తేదీ జరగనున్నట కార్యక్రమంలో అందజేసేందుకు నియోజవర్గ నాయకత్వం సిద్ధంగా ఉండగా లేనిపోని అసత్య ప్రచారాలు చేసి పార్టీని విభజించే కార్యక్రమం మొదలుపెట్టారని అన్నారు. మీరు చెప్పే అసత్య ప్రచారాలను తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు. నమ్మే స్థితిలో లేరని వారన్నారు. మీ వైఎస్ఆర్ పార్టీని మీ సాక్షి మీడియాను ప్రజలు ఎప్పుడో బహిష్కరించారని అతి తొందరలో అవి మూతపడే రోజులు దగ్గరలో ఉన్నాయంటూ ఘాటుగా ఖండించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాంద్రపాటి రాజు , రుద్ర శ్రీనివాస్, అని శెట్టి గంగరాజు, గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల, ద్వారకా తిరుమల మండలాలకు చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు

## విశ్వావసు ఉగాది ఉత్సవం సందర్భంగా పథసంచలనం భీమవరంలో రూట్ మార్చ్...

**రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్..**



**అక్షరవిజేత,భీమవరం:** రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ (ఆర్ఎస్ఎస్) స్థాపకులు, యుగద్రష్ట పరమ పూజనీయ డా. కేశవరావు బలీరామ్ హెడ్గే వార్ జన్మదినం ఉగాది పర్వ దినమే. ఆయన ప్రారంభించిన ఈ సంఘం నేడు ప్రపంచం లోనే అతి పెద్ద స్వచ్ఛంద సాంస్కృతిక సేవా సంస్థగా 100 సంవత్సరాలు పూర్తి చేసుకుం టోంది. ఈ శుభ తరుణంలో గణవేషధారి స్వయంసేవకులతో, ఘోష్ తో కూడిన పథ సంచలనం భీమ వరం లో రూట్ మార్చ్ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్. సుధాకర్ (ప్రాంత విద్యార్ణేతర తరుణ వ్యవ సాయి ప్రముఖ్, విశాఖ పట్టణం)డాకలిదిండి బ్రహ్మరాజునగర సంఘచాలక్ తదితరులు పాల్గొన్నారు

## గ్రూప్ రాజకీయాలు చేస్తున్నాతెలుగు తమ్ముళ్లు...

**సస్పెండ్ అయిన వ్యక్తి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం ఏంటి అంటూ అనంతగిరిలో టిడిపి శ్రేణుల నిరసన..ఆయనకు సహకరించబోమని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడానికి వీల్లేదని స్పష్టత ఇచ్చిన మండల నేతలు..**



**అక్షర విజేత అనంతగిరి:** తెలుగుదేశం పార్టీ బహిష్కృత నేత, గత సార్వత్రిక ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన సివేరి అబ్రహంకు వ్యతిరేకంగా తెలుగు తమ్ముళ్లు రోడ్డు ఎక్కారు.సస్పెండ్ అయిన వ్యక్తికి పార్టీలో పనేంటని చంద్రబాబు నాయుడుకి వ్యతిరేకంగా కూటమి అభ్యర్థులు ఓటమికి కారణమైన సివేరి అబ్రహంకు వ్యతిరేకంగా అనంతగిరిలో తెలుగుదేశం శ్రేణులు తీవ్ర స్థాయిలో నిరసన తెలిపాయి. సివేరి అబ్రహంకు తాము సహకరించబోమని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడానికి వీల్లేదని హెచ్చరికలు జారీ చేశారు. ఎవరి అనుమతితో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారో తెలియజేయాలని,ఎవరు తెలుగుదేశం పార్టీలోకి ఆయన తిరిగి ఆహ్వానించారో చెప్పాలని డిమాండ్ చేశారు.చంద్రబాబు ని అమ్మనా బూతులు తిట్టిన వ్యక్తిని ఈరోజు పార్టీలోకి ఎందుకు ఆహ్వానిస్తారని 'సిగ్గు శరం' లేకుండా ఎందుకు పార్టీ కార్యక్రమాలు ఆయన పాల్గొంటున్నాడని ప్రశ్నించారు.తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో అబ్రహం పాల్గొంటే బహిష్కరించాలని కార్యకర్తలు ఎవరూ ఆయన కార్యక్రమాల్లో పాల్గొనవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో సోవేరి సుబ్బారావు,పాంగి బాబి, వి.శంకర్రావు,పాంగి భీమన్న,చిట్టి బాబు,పైనంపాడు సర్పంచ్ గుండన్న,మాజీ జెడ్పిటిసి గురువులు,భీ%శీ%పాల్ మాజీ సర్పంచ్ ఈశ్వర్ రావు సీనియర్ నాయకులు మట్టం బుద్ధు,ధర్మ, వెంకట్,పైడిరాజు,మంజరి బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు



# హుటాహుటిన ముంబైకి తరలింపు.. కొడాలి నానికి ఏమైంది



**అమరావతి:**వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి కొడాలి నాని ఆరోగ్య పరిస్థితి కాస్త విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయనను హుటా హుటిన ముంబైకి తరలించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. హార్ట్ ఆపరేషన్ నిమిత్తమే ఆయనను సడన్ గా ముంబైకి తరలించినట్లు సమాచారం.అవును... గత కొన్ని రోజుల క్రితం కొడాలి నాని తీవ్ర అనారోగ్యానికి గురైన సంగతి తెలిసిందే. గత ఐదు రోజులుగా హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఆయన చికిత్స పొందుతున్నారు. గుండెకు సంబంధించిన సమస్యలతో ఆయన బాధపడుతున్నట్లు చెబుతున్నారు. ఈ సమయంలో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఆయనను ముంబైకి తరలించారు.ఈ సందర్భంగా ఎయిరిండియా ప్రత్యేక విమానంలో కొడాలి నానిని ముంబైకి తీసుకెళ్లగా... ఆయనతో పాటు ఆయన సతీమణి, మరికొంతమంది కుటుంబ సభ్యులు కూడా వెళ్లారు. ఇదే సమయంలో వైద్యుల బృందం కూడా కొడాలి నాని వెంట ఉన్నారని తెలుస్తోంది.వాస్తవానికి ఇటీవల కొడాలి నాని టీమ్ ఎక్స్ లో ఓ పోస్ట్ పెట్టారు. ఇందులో భాగంగా... కొడాలి నాని గ్యాస్ట్రిక్ సమస్యతో ఏఐజీ ఆసుపత్రికి వెళ్లారని... ఆయన క్షేమంగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా... ఆయన ఆరోగ్యం గురించి మీడియాలో వస్తున్న వదంతులను నమ్మకండని తెలిపారు.అయితే.. ఇంతలోనే ఆయనను మెరుగైన చికిత్స కోసమని ముంబైకి తరలించారు. ఈ సమయంలో ముంబై నుంచి ఆయన హెల్త్ బులిటెన్ కానీ.. కుటుంబ సభ్యుల నుంచి అప్ డేట్స్ గానీ రావాల్సి ఉంది. ఈ సమయంలో.. ఆయన త్వరగా కోలుకోవాలని అభిమానులు, కార్యకర్తలు కోరుకుంటున్నారు.హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రి వైద్యులు.. కొడాలి నాని గుండెకు సంబంధించిన మూడు వాల్స్ క్లోజ్ అయినట్లు నిర్ధారించారనే కథనాలొచ్చిన సంగతి తెలిసిందే. దీంతో.. స్టంట్ లేదా బైపాస్ సర్జరీ చేయాలని వైద్యులు కుటుంబ సభ్యులకు సూచించినట్లు సమాచారం. ఈ సమయంలో.. ఆపరేషన్ కోసం ముంబై వెళ్లాలని నిర్ణయించారు!దీంతో... హైదరాబాద్ నుంచి ముంబైకి కొడాలి నానిని ప్రత్యేక విమానంలో ముంబై తరలించారు. ఈ సమయంలో.. ముంబైలోని ఏషియన్ హార్ట్ ఇనిస్టిట్యూట్ కు నానీని తరలించారని చెబ్బుతున్నారు. అక్కడ నానీకి స్టంట లేదా బైపాస్ సర్జరీ చేసే అవకాశం ఉందని అంటున్నారు.
కాగా.. కొడాలి నాని ఆరోగ్యంపై వైసీపీ శ్రేణులు ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం జగన్ కూడా వివరాలు తెలుసుకుంటున్నారని అంటున్నారు. ఈ నేపథ్యంలో.. జగన్ ఆదేశాలతోనే నానీని ముంబై తరలించినట్లు చెబుతున్నారు. ఈ ప్రత్యేక చేశారని అంటున్నారు.

# పుతిన్ పై హత్యాయత్నం ఏం చేశారంటే

**రష్యా :**రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉపయోగించే ఒక అత్యంత ఖరీదైన లిమోజీన్ కారు మాస్కోలో మంటల్లో కాలిపోవడం సంచలనం సృష్టించింది. ఈ ఘటన అధ్యక్షుడిపై జరిగిన హత్యాయత్నంగా అనుమానిస్తున్నారు. అధ్యక్ష భవనం ఆస్తుల విభాగం నిర్వహించే ఈ కారు విలువ దాదాపు రూ.3 కోట్లకు పైగా ఉంటుంది. కారు దగ్ధమైన సమయంలో అందులో ఎవరు ఉన్నారనే విషయం తెలియరాలేదు.
మాస్కోలోని లుబ్యాంకాలో ఉన్న జాతీయ భద్రత సర్వీస్ ప్రధాన కార్యాలయం వద్ద ఈ నెల 29న మొదట ఒక పేలుడు సంభవించింది. ఆ తర్వాత అధ్యక్షుడు తరచుగా ఉపయోగించే ఆరస్ లిమోజీన్ కారులో మంటలు చెలరేగాయి. సమీపంలోని బార్లలో ఉన్నవారు మంటలను ఆర్పడానికి ప్రయత్నించారు. వీడియో ఫుటేజ్‌లో ఇంజిన్ భాగం నుండి మంటలు వ్యాపించి కారు మొత్తం కాలిపోతున్నట్లు స్పష్టంగా కనిపించింది. ఈ ప్రమాదం కారణంగా పెద్ద ఎత్తున పొగ వ్యాపించింది. ఈ ఘటనతో రష్యా అధ్యక్షుడి భద్రతపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.ఇటీవల పుతిన్ అనారోగ్యంతో ఉన్నారనే



ఊహాగానాల నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ కీలక వ్యాఖ్యలు చేశారు. పుతిన్ త్వరలో మరణిస్తారని, ఆ తర్వాత యుద్ధం ముగుస్తుందని ఆయన ఐరోపా జర్నలిస్టులతో అన్నారు. జెలెన్స్కీ వ్యాఖ్యలు చేసిన కొద్ది రోజులకే ఈ కారు దగ్ధం కావడం అనేక అనుమానాలకు తావిస్తోంది.పుతిన్ (72) ఈ లిమోజీన్ కారును తరచుగా ఉపయోగిస్తుంటారు. అంతేకాకుండా ఆయన తన సన్నిహితులకు కూడా ఇదే మోడల్‌ను బహుమతిగా ఇస్తుంటారు. ఇటీవల ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌కు కూడా పుతిన్ ఈ కారును బహుమతిగా ఇచ్చారు.పుతిన్ తన భద్రత విషయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఆయనకు గౌరవ వందనం చేసే గార్డులను కూడా జాతీయ భద్రత సర్వీస్ అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అంతేకాకుండా ఆయన తన సొంత సిబ్బందిని కూడా పూర్తిగా విశ్వసించడం లేదని సమాచారం. ఆయన బయటకు వచ్చినప్పుడు బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ ధరించడం తప్పనిసరి. చెత్త కుండీలు, ఆయన మాట్లాడే ప్రదేశాల సమీపంలోని మురుగునీటి పైపులను కూడా భద్రతా సిబ్బంది నిరంతరం తనిఖీ చేస్తుంటారు. కనిపించే.. కనిపించని భద్రతా సిబ్బంది ఆయనను నిరంతరం కాపాడుతూ ఉంటారు.ఇలాంటి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య అధ్యక్షుడి కారు దగ్ధం కావడం అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఇది నిజంగా హత్యాయత్నమా లేక కేవలం ప్రమాదమా అనేది తేలాల్సి ఉంది. ఈ ఘటన రష్యాలోనూ, చర్చనీయాంశంగా మారింది.

# పిల్లల చేతులు కట్టేసి అట్ల పెనం మీద కూర్చోబెట్టి హింస



**గుంటూరు :**వారిద్దరు కవలలు. చిన్నపిల్లలు. మరీ అల్లరి చేస్తే మంద లిస్తామే తప్పించి.. దారుణ శిక్షలు వేసే ఆలోచన చేయలేం. కానీ.. ఈ సవతితల్లి మాత్రం అమ్మతనానికే కళంకం తెచ్చింది. ఆమె పెట్టిన చిత్రహింసకు ఒక పిల్లాడు చనిపోతే.. మరొకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విన్న ంతనే షాక్ కు గురయ్యే ఈ ఉదంతం ఏపీలోని ఉమ్మడి గుంటూరు జిల్లాలో చోటు చేసు కుంది.పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం కొండవీడు గ్రామానికి చెందిన సాగర్ తాపీ పని చేస్తుంటాడు. పదేళ్ల క్రితం క్రిష్ణా జిల్లాకు చెందిన అనూషతో పెళ్లైంది. మొదటి కాన్పులో ఇద్దరుకవలలు (కార్తీక్, ఆకాశ్) పుట్టారు. ప్రస్తుతం వారికి ఆరేళ్ల వయసు. రెండోసారి గర్భం దాల్చి పాపకు జన్మనిచ్చి చనిపోయింది. దీంతో ఆ పాపను దత్తత ఇచ్చేశారు. ఇద్దరు మగ పిల్లల్ని సాగర్ తన దగ్గరే ఉంచేసుకున్నాడు. రెండేళ్ల క్రితం గుంటూరు జిల్లా ఫిరంగిపురానికి చెందిన లక్ష్మితో రెండో పెళ్లైంది.అందరూకలిసి ఫిరంగిపురంలోనే ఉంటున్నారు. ఇదిలా ఉండగా.. ఎనిమిదినెలల క్రితం ఒక పాపకు జన్మనిచ్చింది లక్ష్మి. అప్పటివరకు కవల పిల్లల్నిబాగానే చూసుకుంటున్న ఆమె.. ఆ తర్వాత నుంచి చిత్రహింసలు పెట్టటం మొదలు పెట్టింది. చీటికిమాటికి కొడుతూ నరకం చూపించేది. భర్త కూడా వీటికి అడ్డు చెప్పకపోవటంతో ఆమె మరింత రెచ్చిపోయింది. ఈ నెల 29న అకారణంగా చిన్నారుల్ని చితకబాదేసిన ఆమె తీరుతో పిల్లలు ఇద్దరు పెద్ద ఎత్తున అరుపులు.. ఏడుపులతో ఇరుగుపొరుగు వారు పిల్లల మేనత్తకు సమాచారం ఇచ్చారు,దీంతో ఆమె అదే రోజు ఫిరంగిపురానికి వచ్చింది. అప్పటికే కార్తీక్ తీవ్ర గాయాలతో అపస్మారకస్థితిలో ఉన్నాడు. మరో పిల్లాడు ఆకాశ్ బాగా వేడెక్కిన అట్ల పెనం మీద చేతులు కట్టేసి కూర్చోబెట్టిన కారణంగా కాలిన గాయాలతో విలవిల్లాడుతున్నాడు. దీంతో.. ఆమె భార్యభర్తలు ఇద్దరిని నిలదీయగా.. వారిద్దరు పిల్లల్ని తీసుకొని కొండవీడుకు వెళ్లిపోయారు. ఈ సమాచారాన్ని పోలీసులకు అందించిన మేనత్త విజయ.. వారిపై ఫిర్యాదు చేసింది. వెంటనే స్పందించిన పోలీసులు కొండవీడుకు చేరుకునేసరికి కార్తీక్ చనిపోయి ఉన్నాడు.కాలిన గాయాలతో తీవ్రంగా అవస్థలు పడుతున్న ఆకాశ్ ను చికిత్స కోసం గుంటూరు జీజీహెచ్ కు తరలించారు. కవల పిల్లలు ఇద్దరు తన వారసత్వానికి అడ్డు వస్తున్నారన్న కారణంగా కక్ష పెట్టుకొని చిత్రహింసలకు గురి చేసినట్లు భావిస్తున్నారు. పిల్లల్ని ఎంతలా చిత్ర హింసలు పెట్టిన వైనం వారికి ఉన్న గాయాల్ని చూస్తే అర్థమయ్యే పరిస్థితి. కేసు నమోదు చేసిన పోలీసులు.. తీసుకొని విచారిస్తున్నారు.

# మోడీ సర్ ఉదారత.. కూలీలకు 7 రూపాయల వేతనం పెంపు

**హైదరాబాద్ :**ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ.. రోజు వారీ పనులు చేసుకునే ఉపాధి హామీ కూలీలపై కరుణ వర్షం కురిపిం చారు. వారి జీవితాలు బాగుండాలని.. వారి ఆదా యాలు పెరగాలని.. ఆకాశాన్ని తాకుతున్న ధరల నుంచి వారు భారీ ఊరట పొందాలని అభిలషిస్తూ.. రోజు వారీ వేతనాన్ని ఎత్తున పెంచారు. ఈ క్రమంలో రోజు వారీ వేతనంలో అక్షరాలా ఏడు రూపాయలను పెంచుతూ.. తాజాగా మోడీ సర్కారు సంచలన కీలక నిర్ణయం తీసుకుంది. దీనిని వచ్చే ఏప్రిల్ 1వ తేదీ నుంచి (మంగళవారం) అమలు చేయాలని అన్ని రాష్ట్రాలకూ ఆదేశాలు జారీ చేసింది.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులకు హాజరయ్యే కూలీలకు 2025-26 ఆర్థిక సంవత్సరంలో కనీస వేతనం రూ.307గా



కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2024-25 సంవత్సరం కంటే రూ.7 అదనంగా పెంచింది. రాష్ట్రంలో ఏప్రిల్ 1 నుంచి పెంచిన కొత్త వేతనం అమల్లోకి వస్తుందని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఉపాధి పథకంలో కూలీలకు కేంద్రం ఏటా కనీస వేతనం రాష్ట్రాల వారీగా ప్రకటిస్తుంది. ఈ మొత్తాన్ని చేరుకునే కూలీల సంఖ్య వేళ్లపై లెక్కించే పరిస్థితి. 2024-25లో కనీస వేతనం 300గా ప్రకటించారు. ఇప్పుడు పెరిగిన భారీ వేతనంతో వారు ఇక నుంచి 307 రూపాయలను అందుకుంటా రు.నోరు కట్టుకున్న విపక్షాలురెక్కాడితే కానీ.. డొక్కాడని కూలీలకు కేంద్రం నోట్లో మన్నుకొడుతున్నా.. విపక్షాలు మౌనంగా ఉండిపోయా యన్న విమర్శలు వస్తున్నాయి. ప్రస్తుతం కప్పు టీ కొనుక్కొని తాగాలంటే రూ.15 రూపాయలు నగరాల్లో రూ.8 గ్రామీణ ప్రాంతాల్లో ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది.

## మలిశెట్టి వీరాంజనేయులు పదవీ విరమణ



**అక్షర విజేత మైలవరం ప్రతినిధి:**ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపోలో 25 సంవత్సరాలు డ్రైవర్‌గా అద్భుతమైన సేవలందించిన మలిశెట్టి వీరాంజనేయులు, పదవీ విరమణను పురస్కరిం చుకుని, ఈరోజు ఇబ్రహీం పట్నం బస్సు డిపోలో ఘనంగా సభ నిర్వహించ బడింది. ఈ కార్యక్రమానికి డిపో కార్మిక పరిషత్ అధ్యక్షులు బికే రావు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య, మాట్లాడుతూ.. "మలిశెట్టి వీరాంజనేయులు, 25 సంవత్సరాల నిరంతర సేవలు ఆదర్శప్రాయమైనవి. ఒక్క మచ్చ కూడా లేకుండా తమ బాధ్యతను నిర్వర్తించడం అభినందనీయమైన విషయం. ఆయన శేషజీవితం ప్రశాంతంగా, ఆయురారోగ్యాలతో గడపాలని మనసారా కోరుకుంటున్నాను, అని పేర్కొన్నారు.అతిథిగా విచ్చేసిన డిపో అధ్యక్షులు చెన్ను బోయినచిట్టిబాబు, మాట్లాడుతూ..ఆర్టీసీ కార్మికులు తక్కువ జీతం తీసుకుంటూ ఎక్కువ శ్రమిస్తున్నా, వారు అందిస్తున్న సేవలకు సముచిత గుర్తింపు లభించాలని కోరుకుంటున్నాను.మలిశెట్టి వీరాంజనేయులు, భవిష్యత్ జీవితంలో ఆరోగ్యం, ఆనందం కలగాలని ఆకాంక్షిస్తున్నాను, అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రామినేని రాజశేఖర్, కార్మిక సంఘం నాయకులు అజ్మీర్ రామోజీ, బత్తుల నాగేశ్వరరావు, రామకృష్ణ, కార్మిక సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో రంజాన్ పర్వదిన వేడుకలు..



**అక్షరవిజేత,.లింగపాలెం:-**లింగపాలెం మండలంలోని పలు గ్రామాలలో సోమవారం రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ధర్మాజీగూడెం మసీదులో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయా మసీదుల్లో మతపెద్దలు రంజాన్ సందేశాన్ని జనులకు వినిపించి అందులోని మంచి విషయాలను వెల్లడించారు. ప్రతివ్యక్తి దానగుణం కలిగి ఉండాలని, తనకు ఉన్నదానిలో దానం చేయడమే గొప్పలక్ష్యంగా భగవంతుడు పేర్కొన్నారని గుర్తుచేశారు. ప్రతిఒక్కరూ మహ్మద్ ప్రవక్త చూపిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. అనంతరం తమ పితురుల సమాధుల వద్దకు వెళ్లి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు గౌస్ మొహిద్దిన్, సయ్యద్ బాజీ, సుభాని, అహ్మద్ ఖాన్, మస్తాన్, సాదిక్, షరీఫ్, కరీముల్లా,, నాగులు తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారుద

## గార్లదిన్నె గ్రామంలో గడ్డివాములు దగ్ధం నాలుగు పశువులకు తీవ్ర గాయాలు

### రెడ్డు లక్షలు వరకు రైతుకు నష్టం





**అక్షర విజేత ఎమ్మిగనూరు:**ఎమ్మిగనూరు మండలం గారదిన్నె గ్రామంలో,పెద్ద ఈరన్న ,చిన్న ఈరన్న ఇంటి దగ్గర ఉన్న గడ్డివాములు ప్రమాదవశాత్తు మంటలు వలన కాలిపోవడం జరిగింది, పక్కన ఉన్నటువంటి రెండు కోడెదూడలు , గేదె కు మంటలు వ్యాపించడం వల్ల గాయాల బారిన పడడం జరిగిందిగ్రామ ప్రజలు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించి పక్కన ఉన్నటువంటి చేదు బావికి మోటార్ వేసి మంటలు అదుపు చేయ డం జరిగినది, ఫైర్ ఇంజన్ రావడంతో మంటలు పూర్తిగా ఆర్పి వేయడం జరిగినది రైతులకు రెండు మూడు లక్షలు రూపాయలు నష్టపోవడం వలన , ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL/2021/81079 ,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com